శ్రీరస్తు శ్రీ లలితాదేవ్యైనమః శ్రీరస్తు

# సిడ్నీపురీ శారదా స్తోత్రమాల



## శ్రీ లలితా సహస్రనామ

## పద్య నమస్సుమాంజలి

తృతీయ సంపుటం

భక్తి ప్రపత్తులతో


తూములూరి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి

సిడ్నీ (ఆస్ట్రేలియా)

# ధారణ

మహోన్నత వటవృక్ష లక్షణాలన్నీ చిన్న విత్తనంలో నిగూఢంగా పొందుపరచిన శక్తి యుక్తి నిరుక్తి. అదే సూత్రంలో అనంతసృష్టితంత్రాన్ని అణువణువునా అంతస్సూత్రంగా నిబద్ధించి విశ్వవిచిత్రాన్ని మంత్రించి, చిత్రించిన ఆదిశక్తి అంతరంగ లీలావినోదం అత్యద్భుతం, అనన్యప్రామాణ్యం.

దేహం, అహం - వీటి సంబంధబంధం ఆలోచించినకొద్దీ అనుభవైకవేద్యం. పంచభూతాల సమాహారమైన శరీరంలో శక్తికేంద్రాలుగా షట్చక్రాలను ఊహించుకుంటే, ఆ కేంద్రాలకు ఉత్పాదక కారణం పరాశక్తి. అహానికి ఉపాదానకారణం దేహం అయితే, ఆ దేహంలోని అజ్ఞాతయోగశక్తికి ఉత్పాదకకారణం ఆదిశక్తి. ప్రతి కేంద్రంలోను ఆ శక్తి భిన్నరూపాల్లో నిలిచి, దేహవ్యాపారాన్నీ, తద్వారా విశ్వప్రకారాన్నీ నిర్వచిస్తుంది, నిర్వహిస్తుంది. ఉపాధియైన దేహంలో అంతర్గతంగా ఉన్న జీవికి, బహిఃప్రపంచంలోని ప్రాణులకు తన విశ్వజనీనతను వింతవింతలుగా, ఆయా దేహాల ప్రకృతికనుసరణీయంగా సాక్షాత్కరింపజేస్తుంది.

ఆ వింతలకు కారణం మాయ అని కొందరంటే, భ్రమ అని మరి కొందరు, అదే నిజమని ఇంకొందరు. ఇలా అగమ్యగోచరమైన తెలియని స్థితిని - అజ్ఞానాన్ని, అవిద్యను - మాయ అని పిలుద్దాం కాస్సేపు. ఆ మాయకు ఆవరణశక్తి, విక్షేపశక్తి అని రెండు విధాల శక్తులున్నాయి. ఉన్న యదార్థ స్వరూపాన్ని దాచి మరుగుపరచేది ఆవరణశక్తి. దానిమీద లేనిదానిని ఉన్నట్లుగా చూపించేది విక్షేపశక్తి. మాయ, అజ్ఞానం ఒకటే అయినా చూసే దృష్టిని బట్టి భేదిస్తాయి. ఉదాహరణకి - గారడివాడు ఒక పువ్వునుంచి వంద పూవులు సృష్టించి మనకు చూపిస్తాడు. అలా చేయగలగడానికి కారణం అతనిలోని మాయాశక్తి. చూసే మనందరం అన్ని

పూవులు చూడటానికి కారణం మన అజ్ఞానం. అలాగే పరమాత్మ దృష్టినుంచి చూస్తే మాయ అయినది జీవులను బట్టి చూస్తే అజ్ఞానం అవుతుంది.

ఇలా మాయ చూపించే వింతరంగుల కాంతులకు ఆలోచనాలోచనాలు చెదిరి, అసలు రహస్యాన్ని విశ్లేషణ చేసి, తాము దర్శించిన దానిని సమర్థించడానికి అనేక సిద్ధాంతాలు ప్రవచించారు వివిధ ప్రవక్తలు.

మట్టి కుండగాను, బంగారం ఆభరణంగాను మారినట్లు ప్రకృతి జగద్రూపంగా మారుతుందనేది సాంఖ్యవాదం, లేక పరిణామవాదం. మాయ చేత కప్పబడిన చైతన్యమే ప్రపంచానికి కారణం, ఈశ్వరుడు నిమిత్తకారణం అని న్యాయవాదం. జీవాత్మలు అనేకులనీ, పరమాత్మ కేవలం నిమిత్తకారణమే, పరమాణువులు సమవాయి కారణం అనేది న్యాయవైశేషికవాదం. జ్ఞానం ఉత్తమకర్మలు చేయడానికే ఉపయోగిస్తుంది, ఉత్తమకర్మల వల్లే జీవాత్మకు మోక్షం కలుగుతుందనేది మీమాంసకవాదం. దేహమే ఆత్మ, జీవాత్మ అంటూ వేరే లేదు, పరమాత్మ అసలే లేదు అనేది చార్వాక వాదం. జీవాత్మ జ్ఞానకర్మల ద్వారా పరమాత్మను చేరుతుందని విశిష్టాద్వైతవాదం. జీవాత్మ, పరమాత్మలు వేరని ద్వైతవాదం. జీవాత్మ, పరమాత్మ ఒకటే, జీవాత్మలన్నీ పరమాత్మ ప్రతిబింబాలనేది అద్వైతవాదం.

'బ్రహ్మ సత్యం జగన్మిధ్య జీవో బ్రహ్మైవ నాపరః' అనే వేదాంతవాక్యాన్ని సమర్థించడం అంత సులభం కాదు. ప్రత్యక్షంగా కనిపించే ప్రపంచం అసత్యమంటే ఎలా నమ్మడం? సామాన్యదృష్టికి కనిపించని పరతత్త్వం ఒకటుందని ఏమిటి ఆధారం? రక్తమాంసాదులతో నిండిన దేహంలోని జీవి పరబ్రహ్మస్వరూపుడని ఎలా సమర్థించడం? కనిపించినది నిజం అనుకోవడం సామాన్యం. కనిపించని నిజాన్ని అన్వేషించడం విజ్ఞుల లక్షణం. కాని కనిపించేది నిజం కాదనీ, కనిపించని పరమార్థమే కనిపించే పదార్థంలో ఉన్నదనీ, అదే సత్యమనీ తెలుసుకునేందుకు

లోకోత్తరమైన అనుభూతి కావాలి. ఆ అనుభూతిని వివరించేందుకు అసామాన్యమైన వాగ్విభూతి కావాలి.

అలా బాహ్యాభ్యంతర దేహ కారణ కార్యాదుల నుంచి, మాయావరణ ధారణ కారణాదులను విశ్లేషిస్తూ, ఇచ్ఛాజ్ఞానక్రియాశక్తులను సుప్రతిష్ఠం చేసే ఆదిశక్తి బృహల్లక్షణాలను దర్శింపచేసే ప్రతిభా భావలహరి ఈ సంపుటంలోని నామాలు.

ఆ పరాశక్తి దేహంలో షట్చక్రాల శక్తిపీఠాల్లోను వివిధాకృతులతో నెలకొని ఉంటుంది. ఆ షట్చక్రాలను ఆవరించిన పంచభూతాత్మక దేహాన్ని మరిన్ని రూపాలతో పర్యవేక్షిస్తూంటుంది, పర్యటిస్తూంటుంది. మాయావరణంలో పరిశీలిస్తే ఆ పరాశక్తి అదృశ్య, దృశ్యరహిత. విమర్శాత్మకంగా సృష్టి అంతా నిండి ఉంటుంది. ఇలా పోనుపోను పైకి తేలికగా కనిపిస్తూ, అంతరార్థాలు అగమ్యగోచరాలుగా ఉంటూ, మాయ కప్పిన పరబ్రహ్మ వలె ఉన్న నామాలివి.

'వీటిని పద్యరూపంలో నడిపించడం ఎలా?' అని ఎప్పుడూ మథన పడతూ బెదురుతూండేవాడిని. అయితేనేం - ఆ సమయానికి ఏదో విద్యుల్లత తళుక్కుమనడం - అప్రయత్నంగా ఆ ఆరాటం తీరడం - అమందానందంతో ఒళ్లు పులకరించడం - అది అపూర్వానుభవం.

తీరుబడి తగ్గడం మూలంగా, దేశకాలపరిస్థితులు, భవసాగరాల మూలంగా ఈ పూజా కార్యక్రమాలకు వచ్చే భక్తబృందం బాగా సన్నగిల్లింది. పౌర్ణమి నాడు అభిషేకం అవ్వగానే భక్తులు పూర్తి కార్యక్రమానికి ఉండలేక నిర్గమించేవారు. మధ్యలో వెళ్లిపోవడం మనసుకు నచ్చని కొందరు పౌర్ణమి అభిషేకానికి రావడం మానుకున్నారు. శుక్రవారం భక్తులు - పౌర్ణమి నాటి బృందంలోని వారు కాక తదితరులు - తక్కువే అయినా, వారు మంత్రపుష్పం కోసం ఎదురుచూసేవారే ! 'ఎవరికేది, ఎంత ప్రాప్తమో నిర్ణయించి, నడిపించే పెద్దమ్మ అన్నీ చూసుకుంటూంటే మనదేముంది? ' అనేది నా సిద్ధాంతం.

ఈ సమయంలోనే సిడ్నీలోని కొందరు మిత్రబృందంతో కలిసి హిమాలయాల్లోని కైలాసశిఖర సందర్శనయాత్రకు వెళ్లాం నేను, మా శ్రీమతి వసుంధర. ఆ యాత్రలోని మా అనుభవాలు పులకాంకితాలు. అపురూపమైన అత్యద్భుత దృశ్యాలు, అత్యంత రామణీయక వాతావరణం, అడుగడుగునా అనుకోని ఆదరాభిమానాలు, అదృశ్యశక్తి అచంచల రక్షణ - వీటన్నిటినీ చవి చూచాము. అనిర్వచనీయమైన అనుభూతి అది.

తిరిగి వచ్చిన యాత్రాబృందాన్ని ఎంతో అభిమానంతో సమాదరించి యాత్రా సమారాధనను సమర్థవంతంగా నిర్వహించిపెట్టారు శ్రీమతి మాలా, శ్రీ శ్రీనివాసన్ దంపతులు. దేవ్యాలయానికి వచ్చే భక్తులు కూడా ఎంతో సాయం చేశారీ కార్యనిర్వహణలో. యాత్రలో మా అనుభవాలే అపూర్వాలనుకుని మురిసిపోయిన మా యాత్రాబృందానికి ఈ దంపతుల ఆదరణ కొసమెఱుపుగా నిలిచిపోయింది.

ఏదో కాలక్షేపంగా, సంక్షేపంగా ప్రారంభించిన ఈ మంత్రపుష్పసుమాంజలి ఇంతకాలం సాగుతుందని ఊహించలేదు. ఈ తృతీయభాగం ఆరంభానికి విస్తృతమై నిలిచింది. ఆ పెద్దమ్మపై భారం వేసి "మిగతా సగం పూర్తిచేయించుకోవమ్మా!" అని ప్రతిసారీ అర్థించేవాడిని. ఆవిడేం వినిపించుకుందో నాకు తెలియదు గాని 'పని ఆవిడదే గదా!' అనేది నా పెంకితనం, మూర్ఖవాదం.

ఇలాంటి మూర్ఖుణ్ణి కూడా తరింపజేసే 'అజ్ఞానధ్వాంతదీపిక'కు అనవరత నమస్సుమాంజలులు.

అవ్యాజకరుణామూర్తి అనుగ్రహాన్ని సదా ఆకాంక్షించే<br>**- తూములూరి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి**

*శ్లో. స్వాధిష్ఠానాంబుజగతా చతుర్వక్త్రమనోహరా !*

*శూలాద్యాయుధసంపన్నా పీతవర్ణాఽతిగర్వితా !!* *104*

శా. షాడ్గుణ్యాత్మక షడ్దళాన్విత సరోజాధిష్ఠ సంవాసితా !
అగ్నిత్తత్త్వషడక్షరాన్వరనుతా ! యానందసంపన్నతా !
బ్రహ్మాద్యైరపిపూజితా ! బుధనుతా ! సిద్ధేశ్వరీ దేవతా !
స్వాధిష్ఠానసరోజ సుస్థితవరా ! సిడ్నీపురీ శారదా !! 504.

శా. చాతుర్వేదవిదాత్మకా ! సకలవిజ్ఞానాధి సంపత్ప్రదా !
ధర్మార్థాధిక కామమోక్షవర దాతృత్వాది శక్తిప్రదా !
బుద్ధ్యాహంకృత చిత్తవృత్తిమనసాన్నిష్ఠే సదా శక్తిదా !
చాతుర్వక్త్రమనోహరా ! శుభకరా ! సిడ్నీపురీ శారదా !! 505.

శా. శూలంపాశకపాలఖడ్గయభయన్ముద్రా సదా ధారయా !
స్వాధిష్ఠానసరోజమధ్యనిలయా ! సర్వాన్ సదా రక్షయా !
దుష్టద్దైత్యవినాశధీరయుత సత్సంకల్పితోత్సాహయా !
శూలాద్యాయుధసంపదాద్యుతివరా ! సిడ్నీపురీ శారదా !! 506.

శా. సౌభాగ్యాద్గుణవర్ణశోభిత శరీరాకార వైరాజతా !
ఆరోగ్యప్రద నిర్మలాధృత హరిద్రాచూర్ణవర్ణాన్వితా !
కాంతిర్మండిత చక్రసంస్థిత మహాసౌందర్యసంకాశితా !
సౌవర్ణాధృత పీతవర్ణవిదితా ! సిడ్నీపురీ శారదా !! 507.

శా. సౌందర్యాధిక దేహకాంతివిలసత్ ప్రాభాస సద్భాసురా
ద్దర్పోద్భూత విలాస సంభరిత కందర్పాతి దర్పాన్ హరా !
భక్తాభీష్ట సమస్తభోగ శుభసౌభాగ్యప్రదా సర్వదా !
శ్రీమాతా ! యతిగర్వితా! గుణయుతా ! సిడ్నీపురీ శారదా !! 508.

(3-2-2006 శుక్రవారం)

*శ్లో. మేదోనిష్ఠా మధుప్రీతా బందిన్యాది సమన్వితా !*
*దధ్యన్నాసక్తహృదయా కాకినీ రూపధారిణీ !!* *105*

శా. ఆలోచ్యాధృత మూలశక్తిదదతా సంకల్పధైర్యప్రదా !
సత్కర్మాచరణాని యోగ్యనియమాదేశాన్ దదా సర్వదా !
రాగక్రోధమదాతిరేక యరిషడ్వర్గాన్నియమ్యాస్పదా !
మేదోనిష్ఠ వరాఖ్యయా ! శుభమయా ! సిడ్నీపురీ శారదా !! 509.

శా. మాధుర్యాద్రసపసంయుతా త్రిమధునా స్సంప్రీతయామానసాన్
సర్వద్రవ్యక మూలదైవ మధునారూపాణి సంరక్షయా !
మేధావృద్ధిప్రదాతృశక్తిద మధుప్రీతా ! సుధాపూరితా !
సిద్ధైశ్వర్య సమస్తభాగ్యవరదా ! సిడ్నీపురీ శారదా !! 510.

శా. బాలాద్యక్షరదేవతాపరివృతా స్వాధిష్ఠచక్రాధిపా !
మాయా మాతృకవర్ణరూపవిదితా ! వాణీరమాసేవితా !
కాళీరూప సమస్తదైత్యదమనాశ్శక్త్యైతు సామర్థ్యతా !
బందిన్యాది సమన్వితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 511.

(10-2-2006 శుక్రవారం)

శా. క్షీరాన్జన్య సుమాధురీ యమృతరూపామ్రాత సంప్రీతయా !
సత్త్వస్సద్గుణధీరదాతృనుత విద్యానీత సంపన్నయా !
సర్వశ్శోభనకారణా గుణయుతా సత్యాన్వితామ్నాయయా !
దధ్యన్నామనసాతిసక్తహృదయా ! సిడ్నీపురీ శారదా !! 512.

శా. స్వాధిష్ఠానసరోజసుస్థిత మహాసంవర్త శక్త్యైర్యుతా !
తేజోరూప దయార్ద్రదృష్టి లసితా లోకాన్ సదా లాలితా !
గర్వానీత సమస్తశక్తియుత దుర్గర్వాణి సంహారతా !
కాకిన్యాఖ్యకరూపధారిణి మణీ ! సిడ్నీపురీ శారదా !! 513.

(12-2-2006 ఆదివారం మాఘపౌర్ణమి)

*శ్లో. మూలాధారాంబుజారూఢా పంచవక్త్రాస్థిసంస్థితా !*
*అంకుశాద్రిప్రహరణా వరదాదినిషేవితా !!* *106*

శా. దేహోధారకశక్తిమండిత చతుర్మాత్రాధియద్దేవతా !
లంబీజాంతర కాంతిశోభిత వర క్లీంబీజ సంవాసితా !
భూతశ్శక్తినియంత్రణా గుణయుతా చక్రే సదా తిష్ఠతా !
మూలాధారసరోజమధ్యనిలయా ! సిడ్నీపురీ శారదా !! 514.

శా. పంచద్భూతనియామకా వినుత సర్వశ్శక్తి తేజోమయా !
తన్మాత్రాద్యనుసంధనాకృతతమా పంచేంద్రియారూఢయా !
సద్యోజాత యఘోర తత్పురుష ఈశా వామదేవాఖ్య త
చ్ఛక్తిశ్శోభిత పంచవక్త్ర వినుతా ! సిడ్నీపురీ శారదా !! 515.

శా. దేహాంతర్యక చక్రమూల వరశక్తిర్వ్యాప్త సర్వాంతరా !
యస్థిర్యాతుసమర్థజీవవరదా ! స్థైర్యేస్సుధీరాస్పదా !
సర్వజ్జీవశరీర దార్ఢ్యకృత ధైర్యోత్సాహ సంప్రత్ప్రదా !
భూతాధిష్ఠిత యస్థిసంస్థితవరా ! సిడ్నీపురీ శారదా !! 516.

శా. దుష్టద్దైత్యవిదారణాయుధధరా ! దుర్గర్వ సర్వాన్ హరా !
హృత్సౌందర్య గుణానుభావతమ సూచిత్వేతు పద్మాన్ ధరా !
విజ్ఞానాధ్యయనానుభావప్రదతా యాపుస్తకాన్ ధారయా !
జ్ఞానోద్భాసిత యంకుశాదిధరణా ! సిడ్నీపురీ శారదా !! 517.

శా. విద్యా ప్రజ్ఞ వివేకశోభిత సురానీకేన సంపూజితా !

చాతుర్వర్గప్రజాన్ సుపాల మహితా ! చాతుర్యధీరాకృతా !

శ్రీ యాషండ సరస్వతీ వరద యాదిశ్శక్తి సంసేవితా !

మూలాధారకచక్రసంస్థితవరా ! సిడ్నీపురీ శారదా !! 518.

(17-2-2006 శుక్రవారం)

*శ్లో. ముద్గౌదనాసక్తచిత్తా సాకిన్యంబా స్వరూపిణీ !*
*ఆజ్ఞాచక్రాబ్జనిలయా శుక్లవర్ణా షడాననా !!* 107

శా. జీవశ్శక్తినియంత్రణాధికరణా యాధారమూలస్థితా !
ముద్గం తండుల నారికేళ గుడసంయుక్తేన క్షీరాన్వితాన్
ఆజ్యం సైంధవసంయుతం పచనయా ముద్గౌదనాసక్తయా
చిత్తా ! సత్త్వగుణాతిశోభితవరా ! సిడ్నీపురీ శారదా !! 519.

శా. మూలాధారకచక్రదేవతవరా యాసిద్ధవిద్యాకృతా !
అష్టశ్శైలపరీవృతా ! సురనుతా ! యానందసద్వైభవా !
ధూమ్రాభాం ! శ్రుతిసర్వవేదవినుతా ! సంపూర్ణప్రజ్ఞాన్వితా !
సాకిన్యంబ సురూపిణీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 520.

శా. కూటత్రయ్యధిసంగమద్విదళపద్మాలంకృతా శోభితా !
నాడీసంగమమండలత్రయ విలాసస్థాన సంవాసితా !
లోకాధీశ్వర యాజ్ఞశక్తి మహితత్ఫాలాగ్ని భీలాకృతా !
ఆజ్ఞాచక్ర ప్రసిద్ధయబ్జనిలయా ! సిడ్నీపురీ శారదా !! 521.

శా. స్వచ్ఛన్మాత్రక సర్వవర్ణ సమతాయోగేన ప్రాకాశతా !
జ్ఞానధ్యాన నియంత్రణాధిగుణ బీజశ్శక్తి సంయోజితా !
భ్రూమధ్యస్థిత యాజ్ఞశక్తివరకేంద్రస్థాన సంవాసితా !
సిద్ధిర్దాత ! విశుక్లవర్ణవిదితా ! సిడ్నీపురీ శారదా !! 522.

శా. షట్భాస్త్రాకృత శోభితానన మహావిజ్ఞానదీప్తిర్ఘనా !

షడ్వ్యక్త్రామిత వత్సలాన్విత జగత్త్రేమైక రూపాననా !

యాపంచేంద్రియ మానసాయుత సదానందాభి సద్భావనా !

భక్తాధీన ! షడాననా ! సురఘనా ! సిడ్నీపురీ శారదా !! 523.

(24-2-2006 శుక్రవారం)

*శ్లో. మజ్జాసంస్థా హంసవతీముఖ్యశక్తి సమన్వితా !*
*హరిద్రాన్నైకరసికా హాకినీరూపధారిణీ !!* 108

శా. అస్థిర్యంతర సంస్థితా సకలజీవాధార శక్తిప్రదా !
దేహాభ్యంతర యంత్రచోదిత మహామంత్రాధిదైవాస్పదా !
ధైర్యోత్సాహ యమాదిసద్గుణయుతా స్సంకల్పసిద్ధిప్రదా !
మజ్జాసంస్థ ప్రసిద్ధ ! విశ్వవినుతా ! సిడ్నీపురీ శారదా !! 524.

శా. షట్చక్రాణ్యధిపత్యకేంద్రనియతాన్ యుచ్ఛ్వాస నిశ్వాస స
ద్బీజామంత్ర నిమంత్రణాద్విదళ యాజ్ఞాచక్రసంవాసితా !
క్షమ్యా ! హంసవతీప్రముఖ్య వరశక్తిర్భూత సమ్మానితా !
జీవాధారక ముఖ్యశక్తిసహితా ! సిడ్నీపురీ శారదా !! 525.

శా. సర్వశ్శోభన వర్ణపూర్ణమిళితా సద్భోజనప్రీతయా !
దేహారోగ్యక వర్ధనాద్గుణ సమాహారేతు సంభావ్యయా !
జీవాస్య క్షుధయార్తివారణ హరిద్రాన్నైక సంప్రీతయా !
విశ్వద్రక్షణ దీక్షదక్షమహితా ! సిడ్నీపురీ శారదా !! 526.

శా. భ్రూమధ్యస్య సరోజకర్ణిక లసత్ప్రేతేన సద్భాసితా !
షట్చక్రాంతర యాజ్ఞచక్రధర శక్తిర్వ్యాప్త సర్వాంతరా !
హాకారాదిక బీజకీలక మహామంత్రస్తుతా ! హాకినీ
రూపాధారిణి ! సర్వసద్గుణమణీ ! సిడ్నీపురీ శారదా !! 527.

(3-3-2006 శుక్రవారం)

*శ్లో: సహస్రదళపద్మస్థా సర్వవర్ణోపశోభితా !*

*సర్వాయుధధరా శుక్లసంస్థితా సర్వతోముఖీ !!* *109*

శా. షట్చక్రోపరిశక్తిపీఠఘన సాహస్రార చక్రస్థితా !

మాహేశ్వర్యయుతా సదా విలసితా సానందప్రాసాదతా !

యోగస్సాధక దర్శనాత్ఫల సహస్రాపత్రపద్మస్థితా !

ధీరాకార ! సుధీవరా ! సురవరా ! సిడ్నీపురీ శారదా !! 528.

శా. విశ్వాంతర్య సమస్తవర్ణగుణ సంపద్యేన సంయోజితా !

సర్వాన్ వాఙ్మయ మూలయక్షర కళామాలాభిభూషాన్వితా !

మంత్రాధీశ్వర సర్వవర్ణయుపశోభామాన సంభావితా !

సర్వజ్ఞాన సమన్వితా ! సుమహితా ! సిడ్నీపురీ శారదా !! 529.

(10-3-2006 శుక్రవారం)

శా. దుష్టశ్శిక్షణ శిష్టరక్షణ సదా సత్కార్యనిర్మగ్న య
త్సాహస్రాణి సుబాహుశక్తియుత ధైర్యోదార శోభాన్వితా !
షట్చక్రాధిపశక్తిమూలవర ఘంటాశూల ఖడ్గాదికాన్
యాసర్వాయుధధారిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 530.

శా. సర్వజ్జీవక ముఖ్యలక్షణ విశేషారూపతాద్గుణ్య త
స్సూక్ష్మాకార నిబద్ధధాతు నిలయా ! సృష్టిక్రమాన్ పాలయా !
వర్ణాతీత సమస్తవర్ణమిళిత శ్శోభాయమానాధృతా !
శుక్లస్సంస్థిత జీవపాలనవరా ! సిడ్నీపురీ శారదా !! 531.

శా. విశ్వవ్యాప్త దృగంతరా కరుణతా సద్వీక్షణాన్ పాలయా !
సర్వప్రాణి ముఖేముఖేన లసితా యానందసానందయా !
చక్షుశ్శోత్రక జిహ్వావాక్ మనఘనాయాఘ్రాణ బుద్ధ్యాని స
ర్వాధారస్థిత సర్వతోముఖముఖీ ! సిడ్నీపురీ శారదా !! 532.

(12-3-2006 ఆదివారం డా. కృష్ణకుమారి గారు వచ్చినప్పుడు చేసిన లలితాసహస్రనామపూజ)

*శ్లో. సర్వౌదనప్రీతచిత్తా యాకిన్యంబా స్వరూపిణీ !*

*స్వాహా స్వధా మతిర్మేధా శ్రుతి స్మృతి రనుత్తమా !!* *110*

శా. యాజీవ క్షుధయార్తి భంజనకృతా సద్భోజనప్రీతయా !
యాహారం పరబ్రహ్మరూప విదితా కుర్వీత సమ్బుద్ధయా !
సర్వాభీష్ట సమృద్ధి భోజనప్రదా ! సర్వౌదనప్రీత చి
త్తా ! సర్వాత్మక జీవశక్తి వరదా ! సిడ్నీపురీ శారదా !! 533.

శా. యాసాహస్రదళాన్వితా సరసిజాధిష్ఠే సదానందితా !
ఆదిక్షాంత సమస్తవర్ణ ప్రకటశ్శక్త్యైర్యుతా భాసితా !
యా సద్భోజనప్రీతచిత్త సకలశ్శక్త్యాయుధాన్ ధార్యతా !
యాకిన్యంబ సురూపిణీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 534.

(14-3-2006 మంగళవారం ఫాల్గుణపౌర్ణమి)

శా. శ్రద్ధాపూర్వక దేవయాజ్ఞిక హవిర్ధానాఖ్య విఖ్యాతయా !
స్వప్రాకాశక జాతవేద వరవర్ణానీత ప్రజ్జ్వల్యయా !
వహ్నిస్తేజస ఈశ్వరాన్విత ప్రభా స్వాహా ప్రసిద్ధాఖ్యయా !
స్వాహానామక సర్వసిద్ధిప్రదతా ! సిడ్నీపురీ శారదా !! 535.

శా. సర్వజ్జీవశరీరధారణప్రదాన్ యద్దేవయాన్ ప్రీతయా !
తేజోరూప మహేశ్వరాయుత ఘనశ్శక్త్యైతు ప్రఖ్యాతయా !
శ్రద్ధామూలక శక్తిరూప సకలజ్జీవే సదాతిష్ఠయా !
వామాదేవతయా ! స్వధావినుతయా ! సిడ్నీపురీ శారదా !! 536.

శా. అవ్యక్తాకృత మూలశక్తి మహిమోపేతాధి సంశోభితా !
సృష్ట్యారంభక నిశ్చలస్థితినిధానాపూర ప్రజ్ఞాన్వితా !
జ్ఞానాత్పూర్వ సునిత్యసంపదయుతా ! ప్రజ్ఞాప్రభావైర్యుతా !
ఆనందాధి సుధామతీ ! గుణమతీ ! సిడ్నీపురీ శారదా !! 537.

శా. విజ్ఞానాత్మక ధారణాయుత ఘనప్రజ్ఞాకృతా ! ధీమతా !
సత్యాలోచన సద్విచార రమణీయానంద బుద్ధైర్యుతా !
బ్రహ్మోహం సతమస్మి సంస్కృతి శ్రుతిజ్ఞానైవ సంపద్యతా !
మేధాదేవి ప్రసిద్ధబుద్ధివినుతా ! సిడ్నీపురీ శారదా !! 538.

శా. కాలాంతప్రళయేన తన్మహిత యుచ్ఛ్వాసాది నిశ్వాస సం
పూర్ణజ్ఞాన ప్రభావశోభిత చతుర్వేదాత్మకా రూపయా !
సంగీతామృత సామగానలహరీ యానంద సద్వీచికా !
శ్రుత్యైర్భావ ప్రభావతీ ! శుభమతీ ! సిడ్నీపురీ శారదా !! 539.

శా. లోకానుద్ధర సద్విధాన నిలయ స్సంస్కృత్య నుత్యాకృతా !
శ్రుత్యస్యాన్మనసేతికార్య సులభస్సంవిద్య సంపద్యతా !
సర్వజ్జీవకృతేతికార్యఫలతాం త్వం స్మృత్యతాం సర్వదా !
స్మృత్యాఖ్యేతి ప్రసిద్ధకీర్తి మహితా ! సిడ్నీపురీ శారదా !! 540.

శా. సర్వశ్రేష్ఠమహత్త్వ సిద్ధియుత దైవాధిక్య శక్త్యోత్తమా !
నత్వత్యాధిక కశ్చదృశ్యత శ్రుతిర్వ్యాఖ్యాన ధీరోత్తమా !
సర్వస్సృష్టి సమూలకారణ మహామాయాధికారోత్తమా !
శోభాపూర్ణ యనుత్తమా ! నుతరమా ! సిడ్నీపురీ శారదా !! 541.

(17-3-2006 శుక్రవారం)

*శ్లో. పుణ్యకీర్తి పుణ్యలభ్యా పుణ్యశ్రవణకీర్తనా !*
*పులోమజార్చితా బంధమోచనీ బర్బరాలకా !!* *111*

శా. భక్తిజ్ఞానతపోనియమ్య వరదా సత్పుణ్యకార్యాత్పరా !
సత్సంకల్పకృతానుభూతిద శుభానందాభిశోభస్కరా !
భక్తాభీష్టద ! మోక్షదాతృవర సద్గుణ్యాతి సంపత్కరా !
దివ్యస్ఫూర్తిద ! పుణ్యకీర్తి వినుతా ! సిడ్నీపురీ శారదా !! 542.

శా. ప్రారబ్ధాది యనేకకర్మఫలితం యౌన్నత్యజాతాశ్రితం
సత్కర్మాచరణేన సర్వశుభ సంపద్వృద్ధి సల్లభ్యతం
ఆగామిత్వ యనేకజన్మ తప షట్సంపత్తిసాధ్యాత్కృతం
త్వంవాల్లభ్యత ! పుణ్యలభ్య ! శుభదా ! సిడ్నీపురీ శారదా !! 543.

శా. పుణ్యానేక కధాసుధా వినుతయా గాయంతి సద్యోగయా !
లోకాధీశ్వర వీరగాధ సతతశ్రోత్రే వరానందయా !
శోభాభాస్వర సత్త్వతేజ మహితా ! సత్పుణ్యచారిత్రయా !
తత్పుణ్యశ్రవణాధికీర్తనగుణా ! సిడ్నీపురీ శారదా !! 544.

(24-3-2006 శుక్రవారం)

శా. ఐంకారాదిక వాగ్భవాన్విత సుధాపూరాభి సద్బీజయా !
హ్రీం మాహేశ్వరబీజమంత్రమహితాన్ ఐంహ్రీం సువిఖ్యాతయా !
యోగక్షేమవహంత్వ భక్తజనతాలోకాన్ సదా పాలయా !
ధీరోదాత్త ! పులోమజార్చితనుతా ! సిడ్నీపురీ శారదా !! 545.

(30-3-2006 గురువారం వ్యయ ఉగాది వసంతనవరాత్రి మొదటి రోజు)

శా. షడ్వర్గాది ప్రభావబంధిత జనోద్ధారేణ దీక్షాన్వితా !
దుష్టారిగ్రహశక్తిమూలజనితా బంధాన్ విమోక్షాధృతా !
ఆపన్నార్తి నివారణా ! సకల సౌఖ్యానంద ప్రాసాదతా !
భక్తాభీష్టద ! బంధమోచని గుణీ ! సిడ్నీపురీ శారదా !! 546.

(31-3-2006 శుక్రవారం వసంతనవరాత్రి రెండవ రోజు)

శా. స్వాభావ్యాదళిభాసమానిత యరాళానీత శోభాలకా !
కామేశ్వర్య సదానురాగ విలసచ్చక్షుర్మదాళీ పరీ
తా తే వక్త్ర హసంతి పద్మవదనం ! సౌందర్య సమ్మోహితం !
సౌగంధ్యత్కచ బర్బరాలక వరా ! సిడ్నీపురీ శారదా !! 547.

(1-4-2006 శనివారం వసంతనవరాత్రి మూడవ రోజు ఉదయం)

*శ్లో. విమర్శరూపిణీ విద్యా వియదాదిజగత్ప్రసూః !*
*సర్వవ్యాధిప్రశమనీ సర్వమృత్యునివారిణీ !!* 112

శా. ప్రాకాశాత్మక చిద్విలాస విభవాన్ విశ్లేషణాన్ శోభితా !
సర్వస్సృష్టికృతేతి శక్తి యఖిలవ్యాపారపారీణతా !
వాగ్రూపాన్వితా సమస్తజగతీం విస్ఫూర్తిమానాకృతా !
ఆత్మజ్ఞాన విమర్శరూపిణి మణీ ! సిద్ధీపురీ శారదా !! 548.
(1-4-2006 శనివారం వసంతనవరాత్రి మూడవ రోజు సాయంత్రం)

శా. శాస్త్రజ్ఞాన సమన్వితా ! సకల సంపద్వైభవాభీష్టదా !
బ్రహ్మజ్ఞాన సమగ్రసాధనకృతాన్ యానందమోక్షప్రదా !
విశ్వాంతర్య యణోరణీయ మహతో మాహాత్మనా కీర్తితా !
జ్ఞానజ్ఞేయసురూప విద్య వినుతా ! సిద్ధీపురీ శారదా !! 549.
(2-4-2006 ఆదివారం వసంతనవరాత్రి నాల్గవ రోజు ఉదయం హోమం)

శా. వాయ్వగ్నిర్జలపృథ్విమూలగుణ సద్యాకాశ బ్రహ్మాండ సృ
ష్ట్యామాత్రాత్మక శక్తి సంయుత మహాకాశాధి భాండోదరా !
స్థూలస్సూక్ష్మకకారణాకృత జగత్పాలా ప్రభా భాసురా !
యాకాశాది జగత్ప్రసూః వినుతయా ! సిద్ధీపురీ శారదా !! 550.
(2-4-2006 ఆదివారం వసంతనవరాత్రి నాల్గవ రోజు సాయంత్రం)

శా. స్థూలస్సూక్ష్మశరీరరుగ్మత మనస్సంబంధినా యాధినాం
చార్వాకాదిక నాస్తివాదయుత యజ్ఞానాది తద్వ్యాధినాం
సర్వాన్వారణశక్తియుక్తి మహితా ! సంపూర్ణ యారోగ్యదా !
సర్వవ్యాధి ప్రభావదోషశమనీ ! సిద్ధీపురీ శారదా !! 551.

(3-4-2006 సోమవారం వసంతనవరాత్రి అయిదవరోజు సాయంత్రం)

శా. ఆధివ్యాధిభయాన్నివార సకలజ్జీవాన్ పునర్జీవయాన్
యజ్ఞాతద్విరహేతు మృత్యువలయాన్ సంభేద్యతాన్ శాశ్వతం
తన్మృత్యుంజయమంత్రశక్తిమహితా ! జ్ఞానప్రభావాకృతా !
సర్వాన్ మృత్యునివారిణీ ! సురమణీ ! సిద్ధీపురీ శారదా !! 552.

(4-4-2006 మంగళవారం వసంతనవరాత్రి ఆరవరోజు సాయంత్రం)

*శ్లో: అగ్రగణ్యాఽచింత్యరూపా కలికల్మషనాశినీ !*
*కాత్యాయనీ కాలహంత్రీ కమలాక్షనిషేవితా !!* *113*

శా. విశ్వస్సృష్టి ప్రధానకారణగుణా ధీరేణ రూపాగ్రణీ !
దేవానాం ప్రథమేన సేవితపద స్స్వాక్షాధికారాగ్రణీ !
షట్చక్రాగ్ర సహస్రపద్మవర మధ్యస్థిత్య శోభాగ్రణీ !
భక్తానుగ్రహ యగ్రగణ్య రమణీ ! సిడ్నీపురీ శారదా !! 553.
(5-4-2006 బుధవారం వసంతనవరాత్రి ఏడవ రోజు సాయంత్రం)

శా. ధ్యానాతీత గుణాత్మకా ! విమలతత్త్వానీత శక్త్యాత్మకా !
యావాఙ్మానసగోచరా ! విపుల శుద్ధస్సత్త్వ సర్వాత్మకా !
బ్రహ్మానందమయాధిరూప వర యాత్మజ్ఞానసాధ్యాత్మకా !
పాపాన్నాశ ! యచింత్యరూప వినుతా ! సిడ్నీపురీ శారదా !! 554.
(6-4-2006 గురువారం వసంతనవరాత్రి ఎనిమిదవ రోజు సాయంత్రం)

శా. ధర్మక్షీణత మర్మభాషణ సదా దుర్మంత్రకాలుష్యయాన్
జీవల్లక్షణలక్షితం కలియుగం పాపౌఘ సంబాధితం
త్వన్నామస్మరణే వినశ్యతి కలౌ కాలుష్యతన్నాశినీ !
మాయాతీత సురూపిణీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 555.
(7-4-2006 శుక్రవారం వసంతనవరాత్రి తొమ్మిదవ రోజు సాయంత్రం)

శా. ఆర్షేయత్కతు యాశ్రమేన విలసద్విజ్ఞాన సద్భాసితా !
కం సర్వేంద్రియ మూలభూత నిలయా ధీశక్తి ప్రాభాసితా !
సర్వోన్నత్య ప్రభావిభాస విదితత్తేజస్వి కాత్యాయనీ !
షష్ఠే దుర్గ ప్రసిద్ధనామ వినుతా ! సిడ్నీపురీ శారదా !! 556.

శా. సృష్ట్యంతప్రళయేన కాలరహితాం తన్మాత్ర సాక్షీకృతా !
మృత్యుర్నాశప్రభాగుణేన విభవాన్ మృత్యుంజయాధీశ్వరీం !
కాలాంభోధి నిబద్ధశక్తిమహితా ! కంకాళమాలాధృతా !
కాలాతీతక ! కాలహంత్రి వినుతా ! సిడ్నీపురీ శారదా !! 557.

శా. దైత్యారేణ సదా ప్రపూజిత మహావిష్ణోర్నతస్సన్నుతా !
షట్పద్మాక్ష సుషుమ్నమార్గచలితాన్ తశ్శక్తి సంసేవితా !
లక్ష్మీరూప సమస్తజీవ సతతస్సంసేవితా ధీమతా !
శ్రీ శక్తీ ! కమలాక్షసేవితవరా ! సిడ్నీపురీ శారదా !! 558.

(13-4-2006 గురువారం చైత్రపౌర్ణమి)

*శ్లో: తాంబూలపూరితముఖీ దాడిమీ కుసుమప్రభా !*

*మృగాక్షీ మోహినీ ముఖ్యా మృడానీ మిత్రరూపిణీ !!* *114*

శా. సౌఖ్యానందభవానుభూతి విలసస్సంకేత బింబాధరా !

కామేశ్వర్య మహానురాగనయనోత్సాహేతి పద్మాననా !

బ్రహ్మేంద్రాది సురాధిసేవితవరా ! తాంబూలపూర్ణాన్ముఖీ !

విశ్వాకర్షణ శోభమాన వదనా ! సిడ్నీపురీ శారదా !! 559.

శా. సౌందర్యాన్విత సౌకుమార్య వదనా ! సౌమ్యాతిరేకాద్గుణా !

సత్కారుణ్యా శుభాభికామన గుణా ! కాంత్యేన సర్వారుణా !

త్యాగస్ఫూర్తి ప్రభావభాసుర సదానందానుభావార్ధనా !

శోభాపూరిత దాడిమీసుమప్రభా ! సిడ్నీపురీ శారదా !! 560.

(14-4-2006 శుక్రవారం తమిళ ఉగాది, గుడ్‌ఫ్రైడే, శ్రీ వేంకటేశ్వర, లలితాపూజ)

శా. దుష్టాన్ వారణ భక్తపాలన జగస్సంక్షేమ దీక్షాకృతా !
సన్మార్గాచరణేతు బుద్ధిప్రదతా ! ధ్యేయాన్ సదా దద్యతా !
మూలాధారక మూలతార శుభలగ్నావిష్ట శోభా ! మృగా
క్షీ ! మాహేశ సదా విలోకనయనా ! సిడ్నీపురీ శారదా !! 561.

శా. జీవస్సృష్టి ప్రధానకారణ శుభత్కామేతు ప్రోత్సాహితాన్
క్షీరస్సాగరమంథనే యమృతప్రాసాదేతు సమ్మోహనా !
మాయాజాలపరీత సర్వజగతీం సద్దర్శనాన్ మోహితా !
హ్రీంకారాకృత మోహినీ ! రసధునీ ! సిడ్నీపురీ శారదా !! 562.

శా. సృష్టిర్పూర్వ సమస్థితా ! సకలదేవాధీశ సంపూజితా !
వాక్మాధుర్య సుశోభితా ! హరముఖాలోకే సదానందితా !
నాదస్థాన ప్రధానదైవతవరా ! మోదప్రమోదాన్వితా !
ముఖ్యా ! సఖ్యగుణాభిషిక్త సుముఖా ! సిడ్నీపురీ శారదా !! 563.

శా. సత్త్వస్సద్గుణభావసంయమిత విశ్వాధీశ ప్రాణేశ్వరీ !
సృష్టిస్థిత్ లయకార్య సాక్షినిలయా ! శర్వాణి ! సర్వేశ్వరీ !
జాతన్మృత్యు యతీత శక్తిద ! మృడానీ ! సర్వజీవేశ్వరీ !
బ్రహ్మానందసుధావిలాసలహరీ ! సిడ్నీపురీ శారదా !! 564.

శా. సృష్టిర్జీవన పోషణా సుకరణా యాదిత్య తేజస్వినీ !

కాలాన్నిర్ణయ పాలితాఖిలజగాన్ పారమ్య రమ్యద్గుణీ !

శ్రేయోదాయక సన్మతాన్ సకల సాద్గుణ్య ప్రసాదాన్మణీ !

సాక్షీభూత సుమిత్రరూపిణి ! మణీ ! సిద్ధీపురీ శారదా !! 565.

(21-4-2006 శుక్రవారం)

*శ్లో: నిత్యతృప్తా భక్తనిధి ర్నియంత్రీ నిఖిలేశ్వరీ !*

*మైత్ర్యాదివాసనాలభ్యా మహాప్రళయసాక్షిణీ !!* *115*

శా. వాంఛాలేశ మనోవికాస సుఖసంహర్షేణ సల్లాసితా !

నిత్యస్సత్యప్రభావ సత్త్వగుణ సంపద్యేన సంశోభితా !

ఆత్మజ్ఞానమహత్త్వపూర్ణయుత బ్రహ్మానందరూపాకృతా !

విశ్వాన్ రక్షిత నిత్యతృప్త విదితా ! సిడ్నీపురీ శారదా !! 566.

శా. భక్తాభీష్టవరప్రదాన సకలైశ్వర్యేణ ప్రాకాశయా !

పద్మశ్శంఖ సురత్నపాండుక మహాకాళాని వైసర్పయాన్

రత్నంపింగళకాళమాణవక ప్రఖ్యాతాన్నిధీన్ పాలయా !

సత్సంపద్విభవాభ భక్తనిధయే ! సిడ్నీపురీ శారదా !! 567.

శా. సర్వోన్నత్యమహాధికారయుత విశ్వస్సృష్టి సత్పాలనా !

కారుణ్యాభయదాయకా ! సకలజీవాలోక సల్లాలనా !

త్రైమూర్త్యాన్ ఘనసృష్టిపాలన నియంత్రీ ! సర్వతంత్రాసనా !

కర్మాధీత ఫలాన్నియంత్రమహితా ! సిడ్నీపురీ శారదా !! 568.

శా. యావత్సృష్టి సురూపిణీ ! సకలశక్తిర్మాత్ర చిద్రూపిణీ !

లోకాధీశ్వరమానసాధికరణీ ! కారుణ్యధీరాగ్రణీ !

దేహాంతర్య సమస్తశక్తినియతాన్ షట్చక్రసంచారిణీ !

శ్రీ శక్తీ ! నిఖిలేశ్వరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 569.

(28-4-2006 శుక్రవారం)

శా. సఖ్యం భావ కటాక్షసమ్మదిత సోపేక్షాది తద్వాసనా
దోగ్యగస్సాధక లభ్యతే తవకృపాసంపన్న ప్రాసాదతా !
కళ్యాణాద్గుణశక్తిమూలమహితా ! మైత్ర్యాది సద్వాసనా
లభ్యా ! భక్తిసులభ్య ! లభ్యసుగుణా ! సిడ్నీపురీ శారదా !! 570.

శా. ఈశల్లీన సమస్తసృష్టిలయతత్కార్యాణి వీక్షాధృతా !
కల్పాంతేన సురేంద్రబ్రహ్మయుపసంకల్పేతు సాక్షీకృతా !
జన్మాంతే పరకర్మసాక్షికృత మాహాప్రళయతా సాక్షిణీ !
సృష్టిస్థిత్లయ సాక్షిభూతనిలయా ! సిడ్నీపురీ శారదా !! 571.

(5-5-2006 శుక్రవారం)

*శ్లో. పరాశక్తి పరానిష్ఠా ప్రజ్ఞానఘనరూపిణీ !*

*మాధ్వీపానాలసా మత్తా మాతృకావర్ణరూపిణీ !!* *116*

శా. సర్వస్సృష్టిపదార్థమూల నిలయా ! యాధారశక్తిర్మయీ !

యోగస్సాధ్య తురీయభావ నియతాన్ సమ్యక్ పరా చిన్మయీ !

ధాత్వాతీత మహేశ్వరాయుత పరాశక్తీ ! ప్రభావాన్మయీ !

విశ్వశ్శక్తిమహత్త్వప్రజ్ఞ నిలయా ! సిడ్నీపురీ శారదా !! 572.

శా. పూర్ణజ్ఞానప్రదర్శితాన్విత పరబ్రహ్మేణ నిత్యస్థితా !

యోగస్సాధక యున్మనస్థితి సురూపజ్ఞాన సంశోభితా !

అద్వైతాకృత యాత్మదర్శక పరానిష్ఠా ప్రభావాన్వితా !

సర్వోన్నత్య తురీయసంస్థితనుతా ! సిడ్నీపురీ శారదా !! 573.

శా. సత్యజ్ఞానప్రపూర్ణ ప్రజ్ఞసహితద్విజ్ఞాన విద్వన్మణీ !

నైర్గుణ్యాత్మక బ్రహ్మరూప విదితత్ ప్రజ్ఞాప్రభావాగ్రణీ !

ఆత్మజ్ఞాన ఘనీభవాత్మక ఘనస్సాకార తేజన్మణీ !

ప్రజ్ఞానాద్ఘనరూపిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 574.

(12-5-2006 శుక్రవారం వైశాఖపౌర్ణమి)

శా. భక్తాధీనత వత్సలాన్విత రసానందేన తాదాత్మ్యయా !
పూర్ణజ్ఞానప్రభావ భావనయుతా సంహర్షహర్షేణయా !
యోగీమానస సుస్థిరస్థితయ మాధ్వీపాన సద్యాలసా !
బ్రహ్మానంద సుధాపయోధి విహరా ! సిడ్నీపురీ శారదా !! 575.

శా. సర్వస్సృష్టిలయం పునర్విచలితం శక్తిత్వయేస్సాధ్యతాన్
నాన్యత్ యత్పర తద్విచిత్ర తవ సర్వల్లోక ప్రోక్తం నుతం
నిత్యం సత్యమనంత బ్రహ్మ విదుషద్విజ్ఞాన పూర్ణాయుతాన్
మత్తా ! భక్తజనానురక్తహృదయా ! సిడ్నీపురీ శారదా !! 576.

శా. ద్వాత్రింశద్వర యక్షరాకృత జగత్సాహిత్య సత్యాకృతా !
స్వర్యాన్ వ్యంజనవర్ణమాతృక శివశ్శక్త్యైక్య సంశోభితా !
ఆదిక్షాంత సమస్తవర్ణసహితా ! యా మాతృకారూపిణీ !
నాదప్రేరక వాఙ్మయాకృతమణీ ! సిడ్నీపురీ శారదా !! 577.

(19-5-2006 శుక్రవారం)

*శ్లో: మహాకైలాసనిలయా మృణాళమృదుదోర్లతా !*

*మహనీయా దయామూర్తిః మహాసామ్రాజ్యశాలినీ !! 117*

శా. విశ్వాధీశ్వరసంయుతా ! సకలజీవశ్శక్తిప్రసాదతా !
సాహస్రారకపద్మమధ్య శివశక్తిర్మాత్ర ప్రత్యక్స్థితా !
శ్రీ చక్రాంతర బిందుమధ్యగ మహాకైలాస సద్యాలయా !
హ్రీంకారాత్మకశక్తిసంయుతవరా ! సిడ్నీపురీ శారదా !! 578.

శా. నాళీకాకృత సౌకుమార్య మృదులత్వాకార బాహూన్యుతా !
సూక్ష్మాకారక పింగళా యిడ యుతా సౌషుమ్న్యశక్త్యాకృతా !
భక్తానుగ్రహదా ! మృణాళమృదుదోర్యుక్తాలతా మానితా !
యోగీమానసనిత్యవాసలతికా ! సిడ్నీపురీ శారదా !! 579.

శా. త్వం దాస్యే కరుణాప్రపూరిత శుభాభీష్టాని సంపత్ప్రదా !
త్వం ధ్యానాత్ తవసన్నిధే వరప్రదా ! సాయుజ్య సంసిద్ధిదా !
బ్రహ్మజ్ఞానవరాత్మకాన్ తవఘనస్తాదాత్మ్య ముక్తిప్రదా !
శ్రీ మాతా ! మహనీయ శక్తినిలయా ! సిడ్నీపురీ శారదా !! 580.

శా. సర్వజ్జీవసురక్షదీక్ష కరుణాపాంగాభిసద్వీక్షయా !
హృల్లేఖాకృత శక్తిసంయుత కృపాపారా ! సురాధ్యక్షయా !
బ్రహ్మేంద్రాది సురేంద్రసేవిత దయామూర్తీ ! కటాక్షాక్షయా !
దేహాంతర్య యనాహతేన చరితా ! సిడ్నీపురీ శారదా !! 581.

శా. సర్వోన్నత్య ప్రభుత్వరక్షణ గుణాధిష్ఠాత్రి ధీశాలినీ !
కోటిత్కోటియమేయసంఖ్యయుత బ్రహ్మాండాని సత్పాలినీ !
జీవత్కారణ యాత్మమూలక మహాసామ్రాజ్యసచ్ఛాలినీ !
బ్రహ్మానంద సురాజ్యభోజ్యరమణీ ! సిద్ధీపురీ శారదా !! 582.

(26-5-2006 శుక్రవారం)

*శ్లో: ఆత్మవిద్యా మహావిద్యా శ్రీ విద్యా కామసేవితా !*
*శ్రీ షోడశాక్షరీవిద్యా త్రికూటా కామకోటికా !!* *118*

శా. విశ్వాంతర్గతశక్తితత్త్వ మహిమోపేతాకృతా ! ధీయుతా !
లోకాన్‌పాలనశక్తి యంశగుణ జీవాంతర్యసంశోభితా !
ఏకోబ్రహ్మ విభిన్నరూప సకలస్సృష్ట్యే సుసంభావితా !
తత్త్వమ్ యస్తుతి యాత్మవిద్యవిదితా ! సిడ్నీపురీ శారదా !! 583.

శా. ఆత్మజ్ఞానప్రపూర్ణభావవిలసత్ విజ్ఞానప్రజ్ఞాకరీ !
శ్రీ సంపద్విభవైకకారణకరీ ! యానంద సిద్ధింకరీ !
ఆమ్నాయాకృత దైవసన్నుత మహావిద్యాఖ్య శోభంకరీ !
దుర్గాపంచశతీతి విద్యవినుతా ! సిడ్నీపురీ శారదా !! 584.

శా. భక్తిజ్ఞానసుభాగ్యమోక్షవరద శ్రీంకారసిద్ధిర్యుతా !
శ్రీ చక్రాన్వరమూల పంచదశి మాహామంత్రబీజాన్వితా !
సర్వోత్కృష్ట సుహృద్యవిద్య యనవద్యాతీత శక్త్యాకృతా !
శ్రీ విద్యా ! పరవిద్యసద్యవరదా ! సిడ్నీపురీ శారదా !! 585.

శా. వాంఛాసిద్ధి ప్రధానలక్ష్యవర భక్తానేక సంపూజితా !
మోహాధీత యనంగసంగరజయే త్వాప్రసాదతాస్సేవనాన్
సృష్ట్యాద్యేన మహేశ్వరేణ వినుతా ! శృంగారసంశోభితా !
విశ్వాధీశ్వర కామసేవిత వరా ! సిడ్నీపురీ శారదా !! 586.

(2-6-2006 శుక్రవారం)

శా. హ్రీంకారాంత త్రివర్గ పంచదశిమంత్రాంతేన శ్రీకార సం
యుక్తాధీత సమస్తశక్తియుత మాహామంత్రరాజార్చితా !
నిత్యస్సత్యకళాప్రపూర్ణనిలయా ! శ్రీషోడశా యక్షరీ
విద్యా ! సద్యశుభానుభూతిప్రదదా ! సిద్ధీపురీ శారదా !! 587.

శా. శ్రీమద్వాగ్భవకామరాజ ఘనశక్తిర్నామకూటాఖ్య దే
హాంతర్యస్థిత బీజశక్తివర కీలక్యేన సంకీర్తితా !
జాగృత్స్వప్న సుషుప్త్యవస్థ నియతద్భావా ! త్రికూటాఖ్యయా !
బ్రహ్మానందప్రదాత్రుమంత్రవినుతా ! సిద్ధీపురీ శారదా !! 588.

శా. కామాఖ్యః పురుషార్థసాధనకృతశ్శక్త్యే సదా దద్యతా !
కామార్యార్ధశరీరశోభిత నుతన్నిష్కామకామార్చితా !
కామాధీతజనేతు ధర్మనిరతన్మార్గేణ సంయోజితా !
కామ్యాకామ్యద ! కామకోటివినుతా ! సిద్ధీపురీ శారదా !! 589.

(9-6-2006 శుక్రవారం)

*శ్లో. కటాక్షకింకరీభూత కమలాకోటి సేవితా !*

*శిరస్థితా చంద్రనిభా ఫాలస్తేంద్రధనుప్రభా !!* *119*

శా. సానందైక యనుగ్రహాన్విత దృగాజ్ఞాబద్ధలక్ష్మీశత

లక్షల్లక్షణ సేవితా ! సురనుతా ! సౌభాగ్యభాగ్యోన్నతా !

కారుణ్యేక్షణ కింకరీకృత రమాశ్రీ కోటి సంసేవితా !

శ్రీ కోణాంతర దైవతైశ్చవినుతా ! సిద్ధీపురీ శారదా !! 590.

(11-6-2006 ఆదివారం జ్యేష్ఠపౌర్ణమి)

శా. శ్రద్ధాగౌరవ లాక్షణీక సకలజ్జీవే శ్శిరస్సుస్థితా !
సాహస్రారసరోజవాసిత శరశ్చంద్రోపమాన్ శోభితా !
శ్రీ చక్రాంతరబిందుమధ్య శిరసఃస్థానే సదా వాసితా !
విశ్వాధీశ శిరస్థితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 591.

శా. శీతస్పర్శసుఖానుభూతి ప్రదతా త్వద్వీక్షణాల్లక్షణా !
కోటీందుప్రభ శోభితానన కృపాపారీణ రమ్యద్గుణా !
సాహస్రార సుధాంబుధీ ఘనరసజ్యోత్స్నా న్నిపాతద్గణా !
ఆనందాత్మక చంద్రసన్నిభప్రభా ! సిడ్నీపురీ శారదా !! 592.

శా. భ్రూమధ్యోపరిసంస్థితా ! త్రిభువనేశీరూప సంభావితా !
ఆజ్ఞాచక్రసమీపశక్తిమహితా ! యాజ్ఞాపయాద్దేవతా !
హ్రీంకారాకృత సుస్థితా ! సకలదేహాంతర్య సద్వ్యాపితా !
ఫాలస్థా ! హరఫాలశక్తినిలయా ! సిడ్నీపురీ శారదా !! 593.

శా. దివ్యద్భాసక సప్తవర్ణమిళితశ్శోభాయమానాన్వితా !
అగ్నిస్తేజమహత్వతత్త్వయుత బిందుర్మాత్ర సంశోభితా !
సంధ్యానామ సరస్వతీప్రణుత మాహాదేవి ప్రఖ్యాతయా !
మాహేంద్రస్య ధనుప్రభా ! రవినిభా ! సిడ్నీపురీ శారదా !! 594.

(16-6-2006 శుక్రవారం)

*శ్లో. హృదయస్థా రవిప్రఖ్యా త్రికోణాంతరదీపికా !*
*దాక్షాయణీ దైత్యహంత్రీ దక్షయజ్ఞవినాశినీ !!* *120*

శా. దహ్రాకాశ నివాస ! భావరహితా ! సర్వాధిదైవాత్మకా !
అర్కస్వస్థల పుండరీకనిలయా ! తన్మధ్యసమ్యక్స్థితా !
సబ్రహ్మా సశివాధిభూత హృదయస్థా ! సత్యసంపత్ప్రదా !
సర్వజ్జీవ హృదంతరాళ చరితా ! సిడ్నీపురీ శారదా !! 595.

శా. దేహాంతర్య యనాహతాబ్జ మణిపూరాంభోజ సంవాసితా !
విజ్ఞానాత్మక తేజపూరిత ప్రభా వేదాంతతత్త్వాత్మకా !
మార్తాండాద్భుత భాసమాన రవిప్రఖ్యా ! విశ్వవిఖ్యాతయా !
సర్వస్సృష్టి సమప్రకాశవిభవా ! సిడ్నీపురీ శారదా !! 596.

శా. అగ్న్యర్కేందుప్రకాశశీర్ష సమమధ్యస్థేన సద్భాసితా !
త్రైకాలాంతర సర్వప్రజ్ఞసహితతత్త్వాధికా శోభితా !
నిత్యా విద్యప్రపూర్ణతాకృత త్రికోణాంతర్యసద్దీపికా !
శ్రీ చక్రస్య త్రికోణమధ్యనిలయా ! సిడ్నీపురీ శారదా !! 597.

(18-6-2006 ఆదివారం లలితాసహస్రనామ వార్షికోత్సవ పూజ)

శా. సృష్టిత్కార్యసమర్థశక్తియుత ప్రాజాపత్యవంశన్మణీ !
తం భక్తాన్ కృపయేన పాలనధృతా వాత్సల్యధీరాగ్రణీ !
సర్వశ్శక్తిసమగ్రభావన జగత్రేపమైక దాక్షాయణీ !
విశ్వద్రక్షణదీక్షదక్ష రమణీ ! సిడ్నీపురీ శారదా !! 598.

శా. రక్తశ్శుంభనిశుంభభండమహిషద్దైత్యాని సంహారిణీ !
అజ్ఞానాంధమదాధికార విమతాహంకార దుర్మర్షణీ !
జ్ఞానధ్యానప్రభావసన్మహిత లోకక్షేమదీక్షామణీ !
అజ్ఞానావృత దైత్యహంత్రి ! సుమతీ ! సిడ్నీపురీ శారదా !! 599.

శా. గర్వాహంకృత యాగనిర్వహణ దీక్షాదక్ష దక్షావమా
నాద్ధుద్ధర్షక యోగప్రజ్వలకృతజ్వాలాన్విదగ్ధా సతీ !
రుద్రాజ్ఞాన్ పరిపాలనోత్సుక ప్రభావావీరభద్రాన్యుతా
ద్దక్షాద్యజ్ఞవినాశినీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 600.

(23-6-2006 శుక్రవారం)

(28-6-2006 నుంచి 20-7-2006 వరకు మానస సరోవర కైలాస పరిక్రమయాత్రా సందర్భంగా సిడ్నీలో లేనందువలన పద్యాలు చెప్పలేదు. 21-7-2006 శుక్రవారం వసుంధరను వైద్యనిపుణుని పర్యవేక్షణలో ఉంచి ఇంటికి తీసుకొనివచ్చు పనిమూలంగా పూజకు వెళ్లుట కుదరలేదు.)

*శ్లో. దరాందోళితదీర్ఘాక్షీ దరహాసోజ్జ్వలన్ముఖీ !*

*గురుమూర్తిః గుణనిధిః గోమాతా గుహజన్మభూః !! 121*

శా. వీక్షన్మాత్ర సమస్తలోకనియతా లక్షణ్యదీక్షాగుణీ !

చైతన్యాత్మకకాంతి సంభరిత దృష్టిర్మాత్ర రక్షామణీ !

ద్రాఘీయస్య సుపద్మపత్రరుచిరశ్శోభా దరాందోళితా

దీర్ఘాక్షీ ! మమ వీక్ష్యతా తవకృపా ! సిద్ధీపురీ శారదా !! 601.

శా. జ్ఞానోల్లాస విభాసితాద్భుత ఘనస్తేజప్రకాశాన్ముఖీ !

విద్యా వాఙ్మయసృష్టిచేతన సుధాపూర్ణా విలాసాన్ముఖీ !

నిత్యస్సత్య సునిర్మలాభ్ర దరహాసోజ్జ్వల్య శోభాముఖీ !

బ్రహ్మానందప్రభావ లాస్య సుముఖీ ! సిద్ధీపురీ శారదా !! 602.

(28-7-2006 శుక్రవారం)

శా. సృష్ట్యారంభ సమాదరేతు వరకామేశ్వర్యప్రోత్సాహితా !
శ్రీ విద్యా ఘనతత్త్వబోధనకృతా గుర్వాఖ్య ప్రఖ్యాతయా !
విజ్ఞానాన్విత సర్వవాఙ్మయవిలాసానంద సందోహయా !
సద్విద్యా గురుమూర్తి కీర్తిమహితా ! సిడ్నీపురీ శారదా !! 603.

శా. షాడ్గుణ్యాత్పరిపూర్ణభావమిళిత త్యాగాది యౌదార్యతాన్
సద్గుణ్యాత్మక సత్త్వరాజసతమోలక్షణ్య ధీరాన్వితా !
శ్రీ చక్రాంతరకోణమూల వరశక్తిర్మాత్ర లీలాకృతా !
సర్వస్సృష్టి కళానిధీ ! గుణనిధీ ! సిడ్నీపురీ శారదా !! 604.

శా. బ్రహ్మాండాది సమస్తసృష్టికృత తేజోవృద్ధి సంపత్కరీ !
సూర్యేందుప్రభశోభితాభ్ర నయనోత్సాహేతు వీక్ష్యంకరీ !
త్రైవిష్టాధిపదైవసన్నుత మహాశక్త్యే ప్రభావాత్కరీ !
గోమాతా ! పశులోకపాలన నుతా ! సిడ్నీపురీ శారదా !! 605.

శా. షట్చక్రాంతరయాననాకృత సురాధీశస్య సన్మాత్రకా !
అజ్ఞానాత్మక జీవరక్షణగుణాపారీణ సర్వాత్మకా !
పంచత్కోశ హృదంతరా విహరతా ! సర్వార్థ శక్త్యాత్మకా !
మాతా ! సద్గృహజన్మభూర్విలసితా ! సిడ్నీపురీ శారదా !! 606.

(4-8-2006 శుక్రవారం)

*శ్లో. దేవేశీ దండనీతిస్థా దహరాకాశరూపిణీ !*

*ప్రతిపన్ముఖ్యరాకాంత తిధిమండలపూజితా !! 122*

శా. బ్రహ్మేంద్రాది సురేంద్రపాలనకళా సంరంభ సంశోభినీ !
ప్రాణాధారక శక్తిమూల పరమేశ్వర్యేణ సంభావినీ !
సూక్ష్మాకార యనంతశక్తినిలయత్కామేశ్వరాన్మానినీ !
దేవేశీ ! హరకేశవాదివినుతా ! సిద్ధీపురీ శారదా !! 607.

శా. వార్తాన్వీక్షత్రయీకవిద్య సహితశ్శాస్త్రార్థ సంయుక్తయా !
దుష్టశ్శిక్షణ కార్యతత్పర శుభానందే సదా దద్యతా !
ఆజ్ఞాపూర్వక దండనీతిగుణ సుస్థానాత్మకా ధీయుతా !
సౌషుమ్న్యాద్వరశక్తితత్త్వమహితా ! సిద్ధీపురీ శారదా !! 608.

శా. దేహాకారపురాంతరస్థ గగనస్థాన స్వరూపాన్వితా !
పూర్ణాకాశ ప్రతిస్ఫుటాకృత ఘటాకాశేవ హృత్పుండరీ
కాక్షాంతర్య సురమ్యతేజ దహరాకాశే లసద్రూపిణీ !
సత్సంకల్పకృతాభిలక్షణనుతా ! సిద్ధీపురీ శారదా !! 609.

(9-8-2006 బుధవారం శ్రావణపౌర్ణమి)

శా. మాసాద్యస్యకళాది పంచదశ నిత్యారూప సంపూజితా !
శారద్రాత్రకళాత్మకావిదిత సర్వారాధనైశ్శోభితా !
పూర్ణజ్ఞానమహత్త్వతేజ ప్రతిపన్ముఖ్యాధిరాకాంత తత్
శోభామండలపూజితా ! సురనుతా ! సిద్ధీపురీ శారదా !! 610.

(11-8-2006 శుక్రవారం)

*శ్లో: కళాత్మికా కళానాధా కావ్యాలాప వినోదినీ !*
*సచామర రమావాణీ సవ్యదక్షిణ సేవితా !!* *123*

శా. అష్టోత్తర్యశతాగ్ని షోడశశత స్సూర్యైకళాభాసితా !
షట్త్రింశశ్శతచంద్రరేఖవిలసత్ జ్యోతిష్మతీరాజితా !
చాతుష్షష్టి సువిద్యవృత్తి సకళాభాసాన్వితా శోభితా !
పాదోద్భూత కళాత్మికా ! వరనికా ! సిడ్నీపురీ శారదా !! 611.

శా. రాకాచంద్రప్రపూర్ణ షోడశకళాధీశాధిదైవాత్మకా !
యా పంచేంద్రియమానసాధిగుణనాధాధీశ చిన్మాత్రకా !
దేహాంతర్యక ప్రాణనాధ ! సకళానాధా ! సుధాపూర్వకా !
విశ్వాధీశ్వర ఈశ్వరీ ! సురవరీ ! సిడ్నీపురీ శారదా !! 612.

శా. శాస్త్రవ్యాఖ్యపురాణకావ్యరస లోలానంద సమ్మోదినీ !
వాగర్ధాన్విత సాహితీ సరససల్లాపానుసంధాయినీ !
ఆర్షేయత్కవితామృతా రసఝరీ మాధుర్యతాస్వాదినీ !
కావ్యాలాప వినోదినీ ! వరఖనీ ! సిడ్నీపురీ శారదా !! 613.

శా. ఐశ్వర్యార్ధప్రదాయినీ సకలవిజ్ఞానాత్మకారూపిణీ !
త్వన్నామస్మరణేతు భక్తమనసాభీష్టాని సాఫల్యతాన్
భోగజ్ఞానప్రదా ! సచామరరమావాణీ శుభాంగైర్యుతాన్
సవ్యద్దక్షిణసేవితా ! గిరిసుతా ! సిడ్నీపురీ శారదా !! 614.

(18-8-2006 శుక్రవారం)

*శ్లో. ఆదిశక్తిరమేయాత్మా పరమా పావనాకృతిః !*
*అనేకకోటిబ్రహ్మాండజననీ దివ్యవిగ్రహా !!* *124*

శా. చైతన్యాత్మక జీవశక్తి సకల వ్యాపార పారీణయా !
బ్రహ్మాండాండనియోగ పాలనకరశ్శక్త్యై స్తవారాధయా !
జ్ఞానైశ్వర్యప్రధాన శక్తిమహితా ! ప్రజ్ఞాప్రభావాత్మయా !
మూలాధారక యాదిశక్తినిలయా ! సిద్ధీపురీ శారదా !! 615.

శా. గణ్యాతీత ప్రమాణ సద్గుణగణాలంకార సంభావ్యయా !
బ్రహ్మాండాది సమస్తవిశ్వభరితా సన్మాన ప్రాభావ్యయా !
దృక్వాఙ్మానస తద్యతీత విమలతత్త్వా ! యమేయాన్వయా !
విశ్వవ్యాపిత సత్త్వతేజ మహితా ! సిద్ధీపురీ శారదా !! 616.

శా. నాయంవాగ్వచనేనలభ్య మనసాద్యప్రాప్యతత్త్వాత్మికా !
ప్రాణాధార సురూప సర్వజగతవ్యాపార నిర్వాహకా !
యాసర్వేంద్రియశక్తిదాతృమహితా ! కామేశ యాత్మేశ్వరీ !
ఆత్మా ! నిత్యసునిర్మలాకృతనుతా ! సిద్ధీపురీ శారదా !! 617.

శా. వ్యక్తావ్యక్తక కాలపూరుష పరబ్రహ్మాస్వరూపాత్మకా !
పూర్ణత్వాన్ నిరపేక్షణీయక నిరాధార స్వభావాత్మకా !
కార్యత్వాకారణమూలబుద్ధి విమలజ్ఞాన ప్రభావాత్మకా !
ఆద్యంతాన్ రహితా ! ప్రమోద పరమా ! సిద్ధీపురీ శారదా !! 618.

శా. జ్ఞానానేవ పవిత్రవిద్యప్రద తద్విజ్ఞానరూపాధృతా !
సచ్చారిత్రమహత్వ తత్త్వయుత శ్లాఘ్యస్తోమ ధీరాకృతా !
పాపౌఘాని వినాశశక్తిమహితా సందర్శమాత్రేనయా !
సర్వశ్రేష్ఠక పావనాకృతినుతా ! సిడ్నీపురీ శారదా !! 619.

(25-8-2006 శుక్రవారం)

శా. ప్రాజాపత్యగ్రహాధిదైవ సకలజ్జీవేతు బ్రహ్మాండ సృ
ష్ట్యాండత్కోటిసహస్ర విశ్వ సమతా పాలేతు విఖ్యాతయా !
పాంచద్భూత యనేకకోటిప్రముఖద్బ్రహ్మాండభాండోదరా
పూర్ణప్రేమసుధానురాగజననీ ! సిడ్నీపురీ శారదా !! 620.

శా. అజ్ఞానాది తమోపహా నుతమహత్తేజస్వ భాస్వత్కరీ !
గర్వాహంకృత దైత్యమర్దనకళా దీప్తేన శోభంకరీ !
పూర్ణజ్ఞాన ప్రకాశతత్త్వ మహితద్దివ్యాస్తు దీప్తింకరీ !
తేజస్ఫూరిత దివ్యవిగ్రహ ప్రభా ! సిడ్నీపురీ శారదా !! 621.

(1-9-2006 శుక్రవారం)

*శ్లో. క్లీంకారీ కేవలా గుహ్యా కైవల్యపదదాయినీ !*
*త్రిపురా త్రిజగద్వంద్యా త్రిమూర్తిస్త్రిదశేశ్వరీ !!* *125*

శా. కామేశ్వర్యమనోవికాసకలితద్బీజాక్షరాధిష్ఠితా !
వాణీమాధవిశక్తితత్త్వ సమయోగానీత సంపన్నుతా !
సృష్టిత్కారక ఈశ్వరేచ్ఛజనితోత్సాహే సమాకర్షితా !
క్లీంకారీ ! వరకామరాజవినుతా ! సిడ్నీపురీ శారదా !! 622.

శా. ఏకైకాక్షరతత్త్వరూపిణి ! పరానందానుసంధాయినీ !
శుద్ధబ్రహ్మసురూపదర్శిని ! యభేదానైక సత్త్వావనీ !
ధ్యానాతీతగుణప్రకాశిని ! ప్రభావానంత సమ్మోహినీ !
ఈంకారాత్మక కేవలా ! శుభకళా ! సిడ్నీపురీ శారదా !! 623.

(7-9-2006 గురువారం భాద్రపదపౌర్ణమి)

శా. దేహాంతర్ హృదయేన సుస్థిత చిదానందాన్వితా భాసితా !
కోశాంతఃకరణే వసంతి సకలవ్యాపారనిర్వర్తితా !
సూక్ష్మార్థప్రతిపాదితాగమ మహామంత్రాధియద్దేవతా !
గుహ్యాద్గుహ్యసురూపిణీ ! వరగుణీ ! సిడ్నీపురీ శారదా !! 624.

శా. జ్ఞానాద్భాసిత సాధకస్య మనసోల్లాసే విలాసాకృతా !
అత్యాన్నత్యపరార్థసాధన మహాకార్యాణి ప్రోత్సాహితా !
సాయుజ్యస్థితి జ్ఞానపూర్ణ వరదా ! మోక్షం సదా దద్యతా !
శ్రీ కైవల్యపదప్రదాయిని మణీ ! సిడ్నీపురీ శారదా !! 625.

(8-9-2006 శుక్రవారం)

శా. త్రైలోక్యం త్రయశక్తి త్రిస్వరమయం త్రయ్యగ్ని త్రిబ్రహ్మయా !
దేవానాంత్రయ దేహభావత్రితయ త్తత్త్వేత్రయం త్రైపురా !
తత్త్వాతీత విశుద్ధిచక్రనిలయా ! త్రైవర్గ శక్త్యాత్మికా !
తత్సర్వం త్రిపురేతి కీర్తిమహితా ! సిడ్నీపురీ శారదా !! 626.

శా. వైకుంఠాద్భువనాధివాసవినుతా ! దేవ్యాస్తు సంకీర్తితా !
ప్రజ్ఞాచిత్తపదార్థకోశమయ దేహాంతర్య సద్వందితా !
సర్వజ్జీవ సురక్షదీక్ష త్రిజగద్వంద్యా ! యనింద్యాకృతా !
భూవర్గాది సమస్తలోకవినుతా ! సిడ్నీపురీ శారదా !! 627.

శా. బ్రహ్మవిష్ణుమహేశరూప సకలస్సృష్ట్యేతు సత్వాలయా !
ఇచ్ఛాజ్ఞానక్రియాత్మశక్తియుత వామాజ్యేష్ఠరౌద్రీమయా !
శ్వేతద్గౌరక కాలవర్ణ మహితశ్శోభా త్రిగుణ్యాత్మయా !
త్రైమూర్తీ ! ఘనకీర్తిమూర్తి ! వరదే ! సిడ్నీపురీ శారదా !! 628.

శా. సర్వద్దేవనమస్కృతాభి మహిమోపేతాధి బ్రహ్మేశ్వరీ !
జాగృత్స్వప్నసుషుప్త్యతీత విమలప్రజ్ఞాన శక్తీశ్వరీ !
విశ్వేదేవ సుయజ్ఞభోక్తృవినుత స్సర్వార్థ సిద్ధేశ్వరీ !
శర్వాణీ ! త్రిదశేశ్వరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 629.

(15-9-2006 శుక్రవారం)

*శ్లో. త్ర్యక్షరీ దివ్యగంధాఢ్యా సిందూరతిలకాంచితా !*
*ఉమా శైలేంద్రతనయా గౌరీ గంధర్వసేవితా !!* *126*

శా. శ్రీమద్వాగ్భవకామరాజ ఘనశక్తిర్బీజ సద్రూపిణీ !
ఇచ్ఛాజ్ఞానక్రియాస్వరూపిణి మహత్‌భావార్థ వాగ్రూపిణీ !
నిత్యాక్షర్య సమగ్రరూప రమణీయ త్ర్యక్షరీ ! చిన్మణీ !
శ్రీం క్లీం హ్రీం వరబీజశక్తి రమణీ ! సిడ్నీపురీ శారదా !! 630.

శా. దివ్యద్రవ్యసువాసనాభరిత సర్వాంగీ ! ప్రభామోహినీ !
కర్పూరాగరు కుంకుమాంకితలసత్ గోరోచనా శోభినీ !
గంధాష్టేన సదాసుపూజిత మహాభోగాన్వరా దివ్యగం
ధాఢ్యా ! దార్ఢ్యగుణాభిదా ! యభయదా ! సిడ్నీపురీ శారదా !! 631.

శా. సౌభాగ్యోదయ చిహ్నసంయుత ప్రభారేఖాంచితా శ్రీయుతా !
త్వత్‌సౌందర్యముఖావలోకిత నవీనార్కారుణా శోభితా !
విశ్వద్రక్షణ దీక్షలక్షణ వహంతీ శోభితాంగైర్యుతా !
సిందూరత్తిలకాంచితా ! గిరిసుతా ! సిడ్నీపురీ శారదా !! 632.

(22-9-2006 శుక్రవారం)

శా. మాతాన్వార కఠోరదీక్షతపసా సాధ్యేతి ప్రాణేశ్వరాన్
కాంతిర్వ్యాపక విశ్వసంస్థితనుతా ! ఓంకారసారాత్మకా !
యోగీన్మానస ఇచ్ఛశక్తిజనిత త్తత్త్వార్థ రూపాత్మకా !
త్రైమూర్త్యాత్మకశక్తి ధీవర ! యుమా ! సిడ్నీపురీ శారదా !! 633.

(23-9-2006 శనివారం శరన్నవరాత్రి మొదటిరోజు ఉదయం)

శా. సర్వోన్నత్య హిమాద్రిరాజతనయా ప్రఖ్యాత శక్త్యాధృతా !
గర్వాహంకృత తారకాసుర హతత్కార్యాణి ప్రోత్సాహితా !
సర్వోత్కృష్టమహౌషధీనిలయ యా శైలేంద్రసత్పుత్రికా !
సర్వస్సృష్టిమహత్త్వరూపిణి మణీ ! సిడ్నీపురీ శారదా !! 634.

(23-9-2006 శనివారం శరన్నవరాత్రి మొదటిరోజు సాయంత్రం)

శా. యోగజ్వాలవిదగ్ధజాత హిమవత్శైలేంద్రవంశోద్భవా !
యాకుందేందుతుషారవర్ణ మిళితశ్శోభాయమానాకృతా !
వర్షాష్టప్రభకన్యరూప సుగుణాలంకార సంశోభితా !
గౌరీ ! శౌరి సహోదరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 635.

(24-9-2006 ఆదివారం శరన్నవరాత్రి రెండవరోజు ఉదయం)

శా. వీణావేణుమృదంగవాద్య సమనోగాయంతి ప్రఖ్యాత త
ద్దేవస్సంఘ సుకీర్తితాఖిల యశశ్శోభాయమానాన్వితా !
సత్త్వస్తేజస దైవతైశ్చవినుతా ! గంధర్వ సంసేవితా !
నాదానంద ప్రభావితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 636.

(24-9-2006 ఆదివారం శరన్నవరాత్రి రెండవరోజు సాయంత్రం)

*శ్లో. విశ్వగర్భా స్వర్ణగర్భా౽వరదా వాగధీశ్వరీ !*

*ధ్యానగమ్యా అపరిచ్ఛేద్యా జ్ఞానదా జ్ఞానరూపిణీ !!127*

శా. కల్పాంతేన సమస్తవిశ్వలయతా తత్త్వస్వరూపాత్వయా !

తత్కర్మాశ్రయ జీవకోటి పునరుద్భావాని త్వయ్యాజ్ఞయా !

త్వత్ ధ్యానాత్కృత యోగిసంఘ తవసాయుజ్యేన సంప్రాప్తయా !

మాయామాత్రక విశ్వగర్భ విదితా ! సిద్ధీపురీ శారదా !! 637.

(25-9-2006 సోమవారం శరన్నవరాత్రి మూడవరోజు సాయంత్రం)

శా. సర్వోత్కృష్టపదార్థరాజధర శోభామాన దివ్యాకృతా !

సృష్టిత్కార్యసమగ్రసాధనక్రియే వాణీధవాధీకృతా !

ప్రాకాశాత్మక సర్వవిశ్వ తవగర్భస్తేన సల్లాలితా !

స్వర్ణద్గర్భ నిగర్భశక్తిమహితా ! సిద్ధీపురీ శారదా !! 638.

(26-9-2006 మంగళవారం శరన్నవరాత్రి నాల్గవరోజు సాయంత్రం)

శా. సర్వశ్రేష్ఠ వరప్రదాత్ర సుగుణాలంకార సంశోభితా !

విద్యుత్కాంతి ప్రభాసభాస రదపంక్తిర్యుక్త సద్హాసితా !

శోభల్లక్షిత సోదరీవరప్రదశ్శక్త్యైవ సంపన్నతా !

భక్తాభీష్టవరప్రదా ! యవరదా ! సిద్ధీపురీ శారదా !! 639.

(27-9-2006 బుధవారం శరన్నవరాత్రి ఐదవరోజు సాయంత్రం)

శా. నాదోత్పాదక మూలశక్తి మహిమోపేతాధి సర్వేశ్వరీ !
సంకల్పాకృత వాక్ స్వరూపక పరాశక్త్యైక్య మాహేశ్వరీ !
సద్వాక్ ప్రేరణకారణస్థిత సహస్రారాధివాసేశ్వరీ !
విశ్వాధీశ్వరి ! వాగధీశ్వరి వరీ ! సిద్ధీపురీ శారదా !! 640.

(28-9-2006 గురువారం శరన్నవరాత్రి ఆరవరోజు సాయంత్రం)

శా. సత్యజ్ఞానమనంతరూప పరమాత్మధ్యేయ సంకల్పతా
సిద్ధిర్లక్ష్య సుసాధ్యయోగమహితధ్యానేవ సల్లభ్యతా !
సర్వజ్ఞత్వ యనంతలక్షణమహత్త్వ ధ్యానగమ్యాధృతా !
నైర్గుణ్యాత్మక బ్రహ్మరూపవిదితా ! సిద్ధీపురీ శారదా !! 641.

(29-9-2006 శుక్రవారం శరన్నవరాత్రి ఏడవరోజు సాయంత్రం)

శా. దృశ్యాదృశ్యవిభూతియుక్తగుణ సాకారా ! నిరాకారిణీ !
జ్ఞానానంత సుకీర్తిసంయుత పరబ్రహ్మస్వరూపాన్మణీ !
నిర్దిష్టాకృతరాహితేతి యపరిచ్ఛేద్యానవద్యాద్గుణీ !
కాలాతీతప్రభావశక్తిరమణీ ! సిద్ధీపురీ శారదా !! 642.

(30-9-2006 శనివారం శరన్నవరాత్రి ఎనిమిదవరోజు ఉదయం)

శా. సత్యాసత్యవివేకవిజ్ఞవిమలప్రజ్ఞాప్రసాదాత్కరీ !
ఆత్మానాత్మవివేచనస్య జనితద్విజ్ఞాన దీప్తింకరీ !
యోగస్సాధకబ్రహ్మతత్త్వవిదిత స్సుజ్ఞానదా శ్రీకరీ !
జ్ఞేయం త్వం సకలార్థబోధనకరీ ! సిద్ధీపురీ శారదా !! 643.

(30-9-2006 శనివారం శరన్నవరాత్రి ఎనిమిదవరోజు సాయంత్రం)

శా. సర్వజ్జీవహృదంతరాళ ఘనజ్యోతిశ్శక్తి ప్రాకాశతా !
నిత్యం సత్యమనంతతేజ మహిత ప్రజ్ఞాప్రభావాన్వితా !
సర్వజ్ఞాన సమన్వయాకృత సదానందా మనోభాసితా !
జ్ఞానైకాగ్ర సువిగ్రహా ! శుభవహా ! సిడ్నీపురీ శారదా !! 644.

(1-10-2006 ఆదివారం శరన్నవరాత్రి తొమ్మిదవరోజు ఉదయం)

*శ్లో. సర్వవేదాంతసంవేద్యా సత్యానందస్వరూపిణీ !*

*లోపాముద్రార్చితా లీలాక్లుప్త బ్రహ్మాండమండలా !!* *128*

శా. వేదజ్ఞానసుసారసంగ్రహ పరతత్త్వ ప్రబోధాన్వితాన్
ఆత్మానందక మోక్షదా యుపనిషద్వాక్యైన సంకీర్తితా !
యోగీన్మానసవాస ! సర్వవినుతా ! వేదాంతసంవేద్యయా !
మోక్షజ్ఞాప్రసాద రమ్యచరితా ! సిద్ధీపురీ శారదా !! 645.

(1-10-2006 ఆదివారం శరన్నవరాత్రి తొమ్మిదవరోజు సాయంత్రం)

శా. నిత్యం బ్రహ్మసుఖానుభూతి పరమానందేతు చిద్రూపిణీ !
భోగావిర్భవ తోషసంభరిత మూఢాజ్ఞాన నిర్వారిణీ !
కోశాంతస్థిత నిత్యనిర్మల సుధాసారాభిసద్వర్షిణీ !
సత్యానంద సురూపిణీ ! శుభగుణీ ! సిద్ధీపురీ శారదా !! 646.

(2-10-2006 సోమవారం శరన్నవరాత్రి పదవరోజు ఉదయం విజయదశమి అభిషేకం)

శా. మౌనీంద్రప్రతిబోధితాన్నుత లలామానామసంకీర్తితా !
శ్రీ మంత్రాంతర శక్తిసాధనతపోనిష్ఠే సుసంభావితా !
ధృత్యైః పంచదశాక్షరీ వరమహామంత్రాధియద్దేవతా !
లోపాముద్ర సమర్చితా ! సురనుతా ! సిద్ధీపురీ శారదా !! 647.

(6-10-2006 శుక్రవారం ఆశ్వయుజపౌర్ణమి)

శా. సంకల్పేన సమస్తసృష్టి నియతత్కారుణ్య సత్పాలనా
క్రీడాలోల వినోదప్రేరిత మహానందా సుహృన్మండలా !
లీలాక్లుప్త సహస్రకోటి ప్రముఖ బ్రహ్మాండసన్మండలా !
కామేశైర్యుత సృష్టికారణనుతా ! సిద్ధీపురీ శారదా !! 648.

(7-10-2006 శనివారం లక్ష కుంకుమార్చన)

*శ్లో. అదృశ్యా దృశ్యరహితా విజ్ఞాత్రీ వేద్యవర్జితా !*

*యోగినీ యోగదా యోగ్యా యోగానందా యుగంధరా!!129*

శా. త్వద్దేహాంతర గుప్త విశ్వ సకలశక్త్యై స్సదాశోభితా !
రూపం నామయుతేతి సర్వజగతీ వైలక్ష్యలక్షణ్యతా !
ఆనందం పరబ్రహ్మయేవ సతతాదృశ్యా ! గుణస్సదృశా !
యావాజ్మానసగోచరా ! సురవరా ! సిడ్నీపురీ శారదా !! 649.

శా. బ్రహ్మాండాది సమస్తవిశ్వ తవదేహాంతర్య సద్గోపయా !
దృష్టిర్మాత్ర యగోచరా వరమహాశక్త్యైతు సంభావయా !
జ్ఞానశ్చక్షు సగోచరా గుణయుతా ! బ్రహ్మాండసంవర్తితా !
వశ్యదృక్త్యనురాగ దృశ్యరహితా ! సిడ్నీపురీ శారదా !! 650.

శా. విద్యావిద్యవివేక విజ్ఞతప్రద జ్ఞానైక స్వరూపిణీ !
తద్జ్ఞేయం నియమేతిశక్తి మహిత ప్రజ్ఞాప్రభావాద్గుణీ !
విజ్ఞత్వద్గుణమేవ విద్యవిషయ శ్చైతన్యధీరాగ్రణీ !
విజ్ఞాత్రీ ! గిరిపుత్రి ! వేదవినుతా ! సిడ్నీపురీ శారదా !! 651.

శా. పూర్ణజ్ఞానసమన్వితాకృత పరబ్రహ్మానుసంధాయినీ !
సర్వజ్ఞత్వ గుణప్రకాశ పరమేశ్వర్యాన్మనోహారిణీ !
వేదాంతప్రతిపాదితాధిక మహావిజ్ఞాన సద్యోగినీ !
సర్వజ్ఞానద వేద్యవర్జిత నుతా ! సిడ్నీపురీ శారదా !! 652.

(13-10-2006 శుక్రవారం)

శా. చిత్తర్వృత్తినిరోధ యింద్రియచలాన్ యంతర్ముఖోద్దీపితాన్
నైశ్చల్యాన్విత శ్రద్ధపూరిత పరాయోగానుసంధాయినీ !
షట్చక్రాంతరశక్తిపాలిని ! కులోత్తీర్ణాధి శక్తీశ్వరీ !
శ్రీ చక్రాంతర యోగినీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 653.

శా. జీవాధీశ పరాత్పరైక్య వరసిద్ధిద్దాత్రు శక్త్యాత్మికా !
భక్తిజ్ఞానప్రసాదమాత్ర సకలస్సత్కర్మ ప్రోత్సాహకా !
యోగానీత మనస్సమాధిగత నైర్మల్యత్వ ప్రాసాదకా !
భక్తాభీష్టద యోగదా ! యభయదా ! సిడ్నీపురీ శారదా !! 654.

శా. షట్చక్రోపరి పద్మమధ్య హరసంయుక్తేన సంశోభితా !
ఆత్మజ్ఞానప్రసాధనా ద్వర మహామంత్రాధిదైవజ్ఞతా !
బ్రహ్మైత్మైక్య సుయోగమార్గ వరదా ! దివ్యానుభూతిప్రదా !
యోగ్యా ! యోగవరా ! సుయోగివినుతా ! సిడ్నీపురీ శారదా !! 655.

శా. అష్టాంగైర్యుత యోగసాధిత మనోన్మన్యస్థితిప్రాప్య తత్
బ్రహ్మానంద సుధారసానుభవ యోగాతీత సద్భాసితా !
సాహస్రారకపద్మసంభవ మహానందానుసంధీయతా !
యోగానంద మరందమాధురిమయా ! సిడ్నీపురీ శారదా !! 656.

శా. సృష్ట్యానంత చతుర్యుగాన్విత మహాకాలాన్ నియంత్రీకరా !

లోకాలోకపరీత విశ్వధరతా సామర్థ్య ధీరావరా !

ప్రజ్ఞామాత్రక సర్వచేతనకృతోల్లాసాన్ విలాసాధరా !

కాలాతీత యుగంధరా ! శుభకరా ! సిడ్నీపురీ శారదా !! 657.

(20-10-2006 శుక్రవారం)

*శ్లో: ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి స్వరూపిణీ !*

*సర్వాధారా సుప్రతిష్ఠా సదసద్రూపధారిణీ !!* *130*

శా. సృష్టిత్కార్య సమర్థసాధన త్రిశక్తీతత్త్వ చిద్రూపిణీ !
బ్రహ్మవిష్ణుమహేశరూప సకలజ్జీవేతు సంరక్షణీ !
శ్రీ చక్రాంతర బిందుమధ్యలసితద్విశ్వాన్ సదాపాలినీ !
ఇచ్ఛాజ్ఞానక్రియాత్రిశక్తి రమణీ ! సిద్ధీపురీ శారదా !! 658.

శా. మూలాధారకచక్రయుక్త జగదాధారా జగన్నాథయా !
మూర్తామూర్త ప్రభాస సత్యమహిత శ్శక్తిత్రయాపూర్ణయా !
స్థూలస్సూక్ష్మకభూత సంభరిత బ్రహ్మాండాని సత్పాలయా !
సర్వాధార వరా ! సుధాకరధరా ! సిద్ధీపురీ శారదా !! 659.

శా. బ్రహ్మాండాఖిల విశ్వధారక వరప్రఖ్యాతి సంపన్నతా !
కాలాతీత గుణాత్మకా ! సకలదేవానీక సంకీర్తితా !
వాక్స్థానాధిప బీజమంత్ర ఘనశక్తిస్సుప్రతిష్ఠాకృతా !
భక్తాభీష్టవరప్రదా ! యభయదా ! సిద్ధీపురీ శారదా !! 660.

శా. వ్యక్తావ్యక్తగుణాధిసంయుత జగత్సాక్షీకృతాకారిణీ !
మాయాకల్పిత సృష్టిసన్నుత ఘనద్విజ్ఞానశోభామణీ !
జాగృత్స్వప్న సుషుప్త్యతీత సదసద్రూపాన్ సదా ధారిణీ !
సత్తామాత్ర చిదాత్మకాకృతమణీ ! సిద్ధీపురీ శారదా !! 661.

(27-10-2006 శుక్రవారం)

*శ్లో. అష్టమూర్తి రజాజైత్రీ లోకయాత్రావిధాయినీ !*
*ఏకాకినీ భూమరూపా నిర్ద్వైతా ద్వైతవర్జితా !!* 131

శా. అష్టప్రకృతి యష్టవిద్య విదితన్మాహేశ్వరాద్యష్టయా !
జీవాత్మా పరమాత్మ రూపగుణ భేదాకార యష్టాత్మయా !
బ్రాహ్మీ వైష్ణవి లక్ష్మి సద్విదిత యష్టశ్శక్తి స్వద్రూపయా !
శిష్టాచారక యష్టమూర్తి విదితా ! సిడ్నీపురీ శారదా !! 662.

శా. మాయామూల యవిద్యయుక్త ప్రకృతిశ్శక్త్యాన్ నిరోధాత్మకా !
దుష్టద్దైత్యవినాశ సద్విజయ దివ్యోత్సాహ ధీరాత్మకా !
షడ్భావాది మనోవికార రహితాకారా ! యజాజైత్రయా !
సత్యబ్రహ్మసురూప శోభితయుతా ! సిడ్నీపురీ శారదా !! 663.

(3-11-2006 శుక్రవారం)

శా. కర్మాకర్మఫలాధికార నియతత్కార్యాణి సంయోజితా !
లోకాలోక సమస్తజీవకరుణాలోక్యేతు శక్త్యాన్వితా !
తత్ లోకాత్ గుణలక్షణానుగుణ వైలక్షణ్య సంపన్నతా !
లోకాన్ యాత్రవిధాయినీ ! వరఖనీ ! సిడ్నీపురీ శారదా !! 664.

(5-11-2006 ఆదివారం కార్తీకపౌర్ణమి)

శా. సంకల్ప ప్రవికల్పసంయుత సురూపా కర్మసాక్షీకృతా !
ఏకం సత్ బహురూపవేదిత పరబ్రహ్మాభిలక్ష్ణ్యతా !
సృష్ట్యాద్యస్థితి యంతకాలసమయే యేకాకినీ సుస్థితా !
అద్వైతాకృత సర్వమేక మహితా ! సిడ్నీపురీ శారదా !! 665.

శా. సద్దృశ్యశ్రుత సద్వితీయ తురియావస్థాస్య తత్త్వాత్మికా !
బుద్ధిర్యాత్మలయాత్మకస్థితి మహానందా విశుద్ధాత్మికా !
సర్వోపాధినివాసతత్త్వ మహదైశ్వర్యాధి శక్త్యాత్మికా !
అద్వైతాకృత భూమరూప వినుతా ! సిడ్నీపురీ శారదా !! 666.

శా. సృష్టిర్వ్యాప్త చరాచరాత్మకయుత శ్శక్త్యైక చిన్మూర్తయా !
సూక్ష్మాకారక సర్వభూత పరమాణుశ్శక్తి సత్కీర్తయా !
జీవబ్రహ్మసమైక్యభావనయుతా ! యానందరూపాత్మయా !
నిర్ద్వైతాకృత యద్వితీయ మహిమా ! సిడ్నీపురీ శారదా !! 667.

శా. స్వాతంత్ర్యా పరతంత్రభావరహితా ! యద్వైత తత్త్వాత్మకా !
జీవాత్మా పరమాత్మ భేదరహితా ! బ్రహ్మైక్య రూపాత్మకా !
సర్వం బ్రహ్మమయం సదాశివమయత్తత్త్వేతి భావాత్మకా !
ద్వైతద్వర్జిత సన్నుతాఖిలగుణా ! సిడ్నీపురీ శారదా !! 668.

(10-11-2006 శుక్రవారం)

*శ్లో॥ అన్నదా వసుదా వృద్ధా బ్రహ్మాత్మైక్య స్వరూపిణీ !*
*బృహతీ బ్రాహ్మణీ బ్రాహ్మీ బ్రహ్మానందా బలిప్రియా !! 132*

శా. వేదప్రోత్థిత యాద్యతేతి సమభూతా భావ ప్రాసాదయా !
ఆయుర్వర్ధక తేజవృద్ధిద సమాహారాని సందద్యయా !
సత్త్వాహార సుసంపదప్రద గుణశ్శోభాని సంవృద్ధయా !
జీవాధారక యన్నదా ! యభయదా ! సిడ్నీపురీ శారదా !! 669.

శా. ఐశ్వర్యాధిక సర్వసంపద శుభస్సౌభాగ్యతాన్ దద్యతా !
ఆగామ్యాదిక పుణ్యకర్మఫలితాన్ సంప్రీతి ప్రాసాదతా !
వాంఛారాహిత కార్యనిర్వహణ సత్కర్తేతు ప్రోత్సాహితా !
మోక్షజ్ఞానసుఖానుభూతి వసుదా ! సిడ్నీపురీ శారదా !! 670.

శా. నాన్యత్కించిదపూర్వమేవ తవశక్తిర్మాత్ర సంభావితా !
సృష్ట్యాంతర్య యణోరణీయ మహతోన్నత్యేన ప్రాభాసితా !
బ్రహ్మజ్ఞానప్రభావభాసిత హరిబ్రహ్మేంద్ర సంసేవితా !
వృద్ధా ! సిద్ధసురేంద్రవందితపదా ! సిడ్నీపురీ శారదా !! 671.

శా. సోహం తత్త్వమసీతి వేదవిదితద్వాక్యార్థ చింతామణీ !
జీవేశ్వర్యసమానభావిత మహాయోగీశ రక్షామణీ !
త్రైమూర్త్యాది పిపీలికాన్ విలసితా పాపౌఘ ప్రక్షాళిణీ !
బ్రహ్మాత్మైక్య సురూపిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 672.

(17-11-2006 శుక్రవారం)

శా. బృహ్మాణ్యత్వ బృహత్వతత్త్వగుణ సంయుక్తేన శోభంకరీ !
వాక్సామర్థ్య ప్రభావభాసిత జగన్మూలైక శక్తీశ్వరీ !
షట్త్రింశక్షర ఛందబద్ధ కవితా విస్ఫూర్తి దీప్తింకరీ !
జ్ఞానానందవతీ ! స్వభావ బృహతీ ! సిడ్నీపురీ శారదా !! 673.

శా. దివ్యజ్ఞానప్రభాసితాన్విత సుధాహాసేన సద్భాసితా !
బృహ్మాణ్యద్గుణకర్మబద్ధ మహితల్లక్షణ్య సంశోభితా !
మాహేశ్వర్యమనోనురాగకలితానందేతు సంపన్నతా !
విజ్ఞానాకృత బ్రాహ్మణీ ! శుభగుణీ ! సిడ్నీపురీ శారదా !! 674.

శా. మాయామూల యవిద్యనాశన మహాశక్త్యైక్య శోభామయా !
సృష్టిస్థిత్లయకార్యకారణ పరబ్రహ్మస్య శక్తిత్వయా !
వాక్సద్భూషణ సద్వరప్రదగుణా భాసావిలాసాన్మయా !
బ్రాహ్మీ ! బ్రహమమయీ ! సదాశివమయీ ! సిడ్నీపురీ శారదా !! 675.

శా. విజ్ఞానానుభవాద్విశేష విమలానందాభి సంపూర్ణయా !
గంధర్వాది ప్రజాపతి ప్రముఖ యానందా ! పరానందయా !
కోశాంతర్య సుఖాద్విలాసిత మహానందాది సందోహయా !
బ్రహ్మానందమరందపానరసికా ! సిడ్నీపురీ శారదా !! 676.

శా. కూష్మాండాది ఫలాన్నివేదన కృత స్వీకృత్యయానందయా !
అజ్ఞానాన్ బలియర్పణాధృత మహాయోగేతు సంప్రీతయా !
సర్వజ్జీవసమత్వదృష్టి కలితద్విప్రాణి సంరక్షయా !
సర్వాత్కర్మ బలిప్రియా ! శుభదయా ! సిడ్నీపురీ శారదా !! 677.

(24-11-2006 శుక్రవారం)

*శ్లో. భాషారూపా బృహత్సేనా భావాభావవివర్జితా !*

*సుఖారాధ్యా శుభకరీ శోభనా సులభాగతిః !!* 133

శా. భావావిష్కృత వాక్ప్రభావ పదవాక్యానేక సంశోభితా !
ఆదిక్షాంతర మాతృకావిదిత వర్ణాలంకృతా భాసితా !
భాషావాఙ్మయసృష్టికారణ ప్రభావానంత సంభావితా !
భాషారూప ! సుభాషితామృతనుతా ! సిడ్నీపురీ శారదా !! 678.

శా. దేవానీకచమూసమేత చతురంగస్సైన్య సంసేవితా !
ఋక్సామాయజువేదమంత్రవినుత జ్ఞానాధిశక్త్యాన్వితా !
ఆమ్నాయాధ్వరమంత్రసన్నుత బృహత్సేనాధిశోభాకృతా !
జ్ఞానావిర్భవ శక్తిమూల మహితా ! సిడ్నీపురీ శారదా !! 679.

శా. సామాన్యాద్గుణద్రవ్యకర్మసమతాన్ భావాత్యతీతాకృతా !
ప్రాగాత్యంతతత వస్త్వభావరహిత ప్రధ్వంస యన్యోన్యతా
భావారాహిత సాక్షిభూత సకలస్సృష్ట్యాన్ సదాపాలయా !
భావాభావవివర్జితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 680.

(1-12-2006 శుక్రవారం)

శా. భావోత్సాహ సుపూజితేన సుముఖైర్యానందసంపత్ప్రదా !

పత్రం పుష్ప ఫలం జలాన్ సమర్పిత మహానందే ప్రసన్నాస్పదా !

సర్వాత్మార్పణ కార్యకారణ సుఖారాధ్యా సమారాధ్యయా !

సంకల్పేన సమస్తసిద్ధి వరదా ! సిడ్నీపురీ శారదా !! 681.

(4-12-2006 సోమవారం మార్గశిరపౌర్ణమి)

శా. సౌభాగ్యప్రద సర్వసౌఖ్య శుభభోగానేక సంపత్కరీ !

త్వద్భక్తేతు సమస్తపుణ్యమహిత త్కార్యాణి శోభంకరీ !

జ్ఞానాద్భాస మనోవికాసకలితానందే ప్రభావాత్కరీ !

భక్తాభీష్టప్రదేశ్వరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 682.

శా. ధర్మార్థాదిక పూరుషార్థ సులభాన్ సల్లభ్య త్వత్సేవితాన్

త్వయ్యర్చన్యత సర్వసిద్ధిప్రదతా ! యౌన్నత్యమోక్షప్రదా !

శోభామాన సువాసినీపరివృతా ! సౌలభ్య సాయుజ్యదా !

సర్వశ్శోభన సత్ఫలభ్యగతిదా ! సిడ్నీపురీ శారదా !! 683.

(8-12-2006 శుక్రవారం)

*శ్లో: రాజరాజేశ్వరీ రాజ్యదాయినీ రాజ్యవల్లభా !*

*రాజత్కృపా రాజపీఠనివేశితనిజాశ్రితా !!* 134

శా. జీవాన్ రంజన సద్గుణాన్విత మహారాజేన సంసేవితా !
మాహాషోడశిమంత్రరాజమహితా ! తారాధిపా యర్చితా !
భాగ్యాధీశ్వర యక్షరాజయధిపా ! శ్రీ రాజరాజేశ్వరీ !
త్రైమూర్త్యాది సమస్తదేవవినుతా ! సిడ్నీపురీ శారదా !! 684.

శా. దేవాన్‌పాలక స్వప్రభుత్వమహిమోద్దీప్తి ప్రసాదాన్మయా !
ఆత్మజ్ఞాన సమన్వయాత్కృత మహాసామ్రాజ్యసంపత్ప్రదా !
స్వర్గావాస ప్రశస్తసౌఖ్య శుభదానందాన్ ప్రపద్యాస్పదా !
భక్తాభీష్టద రాజ్యదాయిని మణీ ! సిడ్నీపురీ శారదా !! 685.

శా. బ్రహ్మాండాది సమస్తలోక సమతా పాలేశ సద్వల్లభా !
స్వారాజ్యాధిప వైభవోన్నత మహాభోగాద్వరాభాసితా !
విశ్వాధీశ్వర మానసా మహిత సామ్రాజ్యాధిపా శోభితా !
శ్రీ చక్రాధిప రాజ్యవల్లభ ప్రభా ! సిడ్నీపురీ శారదా !! 686.

(15-12-2006 శుక్రవారం)

శా. సర్వోత్కృష్ట దయాసముద్ర హృదయాంతర్భాస జీవాధిపా !
బ్రహ్మాండాంతర జీవకోటి సమతావీక్షణ్య లక్షణ్యతా !
దుష్టశ్శిక్షణ శిష్టరక్షణ కళాపారీణ రాజత్కృపా !
ప్రేమోల్లాస సుధానురాగభరితా ! సిడ్నీపురీ శారదా !! 687.

శా. త్వద్భక్తాన్ ఘనరాజరాజపదవీ సంస్థాప్యరాగాయుతా !
శ్రీ చక్రార్చక యోగిపుంగవ తవసాయుజ్యసంపత్ప్రదా !
ద్యుల్లోకాధిప రాజపీఠసునివేశిత్యే నిజా యాశ్రితా !
జ్ఞానాద్భాసిత సర్వశక్తిమహితా ! సిడ్నీపురీ శారదా !! 688.

(22-12-2006 శుక్రవారం)

*శ్లో. రాజ్యలక్ష్మీ కోశనాథా చతురంగబలేశ్వరీ !*

*స్సామ్రాజ్యదాయినీ సత్యసంధా సాగరమేఖలా !!* *135*

శా. స్సామ్రాజ్యస్య వరాధివైభవ గుణాలంకార సంశోభినీ !

శ్రేయఃప్రాభవ దీప్తిమంత ఘనలక్ష్మీ వైభవాకారిణీ !

విజ్ఞానాకృతరాజ్యపాలిని ! సదానందానుసంధాయినీ !

ప్రజ్ఞాప్రాభవరాజ్యలక్ష్మి ! వరదే ! సిడ్నీపురీ శారదా !! 689.

శా. సౌభాగ్యాది సమస్తభోగవిభవత్కోశాధిపాన్ పాలయా !

జీవాన్మానసకోశసుస్థిత మహోల్లాసేతు సల్లాలితా !

దేహాంతర్యక పంచకోశ యధిశక్త్యాధిక్య శోభాయుతా !

బ్రహ్మాండావృత కోశనాథ మహితా ! సిడ్నీపురీ శారదా !! 690.

శా. బుద్ధ్యాహంకృత చిత్తమానస షడంగాయుక్త శక్తీశ్వరీ !

షట్ఛాస్త్రాంగ వివేకసంయుత మహాప్రజ్ఞాన భాస్వత్కరీ !

రంగత్తుంగపదాత్తురంగ చతురంగస్సైన్య మాహేశ్వరీ !

శ్రీ మంత్రార్థబలేశ్వరీ ! శివకరీ ! సిడ్నీపురీ శారదా !! 691.

(29-12-2006 శుక్రవారం)

శా. శౌర్యోత్సాహపరాక్రమాన్విత మహాసామ్రాజ్యధీశాలినీ !
ఆత్మజ్ఞానప్రభావభాసమయ స్వసామ్రాజ్యసత్వాలినీ !
బ్రహ్మానంద సదావిలాసిత పరాసామ్రాజ్య సంధాయినీ !
సర్వోన్నత్యక మోక్షదాయిని మణీ ! సిద్ధీపురీ శారదా !! 692.

శా. నిత్యానంద నిరామయాకృత పరబ్రహ్మ స్వరూపాత్మకా !
సత్యం బ్రహ్మపదార్థ సుస్థిరయుత శ్శక్త్యైతు తత్త్వాత్మకా !
విశ్వస్సృష్టి సమర్ధపాలన ఘనప్రజ్ఞాప్రభావాత్మకా !
సర్వాభీష్టద సత్యసంధ మహితా ! సిద్ధీపురీ శారదా !! 693.

శా. సర్వస్సృష్టి కటిప్రదేశనిలయాంబోధి ప్రకాశోజ్జ్వలా !
సూక్ష్మాకారక యూర్ధ్వలోక పృథివీ సీమాంత శోభత్కళా !
జీవాన్ముద్ర సమంచితాకృత జలాకాశాన్నిబద్ధోజ్జ్వలా !
జ్ఞానస్సాగరమేఖలా ! శుభకళా ! సిద్ధీపురీ శారదా !! 694.

(3-1-2007 బుధవారం పుష్యపౌర్ణమి)

*శ్లో. దీక్షితా దైత్యశమనీ సర్వలోకవశంకరీ !*
*సర్వార్థదాత్రీ సావిత్రీ సచ్చిదానందరూపిణీ !!* *136*

శా. విజ్ఞానార్జన కార్యదీక్షవహ యోగీశాని సంరక్షితా !
సత్కార్యాచరణార్థ శ్రద్ధమహిత స్సౌజన్యసంపూజితా !
శ్రీ విద్యస్య సుధారసామృత లసత్పానార్థ సంహర్షితా !
భక్తానుగ్రహ దీక్షితా ! దృఢవ్రతా ! సిడ్నీపురీ శారదా !! 695.

శా. అజ్ఞానాత్మక దుష్టకార్యకరణాసక్తిర్వినాశాత్మయా !
గర్వాహంకృత దైత్యభావవిమతా న్నిర్మూలశక్త్యాత్మయా !
సద్ధర్మాన్విత శిష్టరక్షణగుణా దీక్షాత్ ప్రకాశాత్మయా !
ధైర్యశ్శౌర్యప్రభావ దైత్యశమనీ ! సిడ్నీపురీ శారదా !! 696.

శా. బ్రహ్మాండాది సమస్తసృష్టి తవశక్తిర్యుక్తి వశ్యంకరీ !
అష్టైశ్వర్యప్రసిద్ధసిద్ధివరద జ్జీవాన్ సురక్షాకరీ !
సామ్రాజ్యత్పరిపాల శక్తియుత సర్వల్లోక వశ్యంకరీ !
సర్వజ్జీవసమానపాలనకరీ ! సిడ్నీపురీ శారదా !! 697.

(5-1-2007 శుక్రవారం)

శా. సౌభాగ్యాధిక సర్వభోగ సుఖశోభానీత ధైర్యోన్నతాన్
ధర్మార్థాయుత కామమోక్షపురుషార్థాధిక్య సంపత్ప్రదా !
సర్వజ్జీవ సమస్తవాంఛితప్రదా ! సర్వార్థదాత్రీ సదా !
భక్తాభీష్టవరప్రదాయిని మణీ ! సిడ్నీపురీ శారదా !! 698.

శా. చైతన్యాత్మక బుద్ధికర్మకరణత్కార్యాణి సంప్రేరణా
శ్శక్తిద్ధాతృ సవితృమూలమహిత శ్శక్తీశ్వరీ ! భాస్వరీ !
వాగ్బీజాత్మక శక్తియుక్త సకలస్సృష్ట్యే స్సదాపాలినీ !
సావిత్రీ ! పరబ్రహ్మతత్త్వసుదతీ ! సిడ్నీపురీ శారదా !! 699.

శా. సత్యంబ్రహ్మ సుతత్త్వభావప్రకటీకృత్యేతు సద్రూపిణీ !
జ్ఞానావిర్భవశాంతిసౌఖ్య శుభదానందేతు చిద్రూపిణీ !
సర్వోన్నత్య సుఖస్వరూపక లసద్యానంద సద్రూపిణీ !
బ్రహ్మానంద సురూపిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 700.

(12-1-2007 శుక్రవారం)

*శ్లో. దేశకాలాపరిచ్ఛిన్నా సర్వగా సర్వమోహినీ !*

*సరస్వతీ శాస్త్రమయీ గుహాంబా గుహ్యరూపిణీ !!* 137

శా. విశ్వానంత సమస్తసృష్టిసమత వ్యాప్తైక శక్తిర్మయీ !

కాలాతీతప్రభావ సంభరిత బ్రాహ్మీభూత జ్యోతిర్మయీ !

నిత్యానందిత దేశకాల యపరిచ్ఛిన్నా ! గుణాధీమయీ !

బ్రహ్మైకత్వ విరాజలక్షణమయీ ! సిద్ధిపురీ శారదా !! 701.

శా. దృశ్యం వాచక శ్రవ్యరూపక గుణాలంకార జీవస్థితా !

పాంచభౌతిక సృష్టిమూల పరమాణుశ్శక్తి సంపన్నతా !

సృష్టిత్పూర్వపరాంతకాల సమతావీక్షణ్య లక్షణ్యతా !

విశ్వవ్యాపక సర్వగా ! సురఘునా ! సిద్ధిపురీ శారదా !! 702.

శా. మాయాజాలక సర్వసృష్టిభ్రమతన్మోహన్మనోహారిణీ !

సృష్టిత్కార్యప్రధానకారణగుణా శోభాయమానాన్మణీ !

నిత్యానిత్యవివేకవిజ్ఞతప్రదా ! మాయాంతరాయామినీ !

త్రైలోక్యాదిక సర్వమోహిని మణీ ! సిద్ధిపురీ శారదా !! 703.

(19-1-2007 శుక్రవారం)

శా. అజ్ఞానాంధవినాశ ప్రజ్ఞమహితద్విజ్ఞాన శోభామతీ !
వీణానాద వినోదినీ ! సరసకావ్యానంద వాచస్పతీ !
వాగ్బీజాద్భుతశక్తి తత్త్వ సుమతీ ! విద్యావినోదాన్మతీ !
అగ్నితత్త్వ సరస్వతీ ! శుభమతీ ! సిడ్నీపురీ శారదా !! 704.

శా. విజ్ఞానాన్విత వేదశాస్త్రవిదిత స్సత్యస్వరూపాత్మయా !
సృష్టితత్త్వ మహత్త్వశక్తిసహిత స్సర్వాంతరాయాత్మయా !
షట్శాస్త్రస్మృతికల్పయోగ విదిత బ్రహ్మప్రభావాత్మయా !
ధర్మశ్శాస్త్రమయీ ! సదాశివమయీ ! సిడ్నీపురీ శారదా !! 705.

శా. కోశాంతర్ హృదయాధివాస వరజీవాత్మైక్య శక్త్యాత్మకా !
సైన్యాధీశ్వర మాతృకావరనుతా ! ధీరాధితత్త్వాత్మకా !
జ్ఞానాద్భాసిత యాంతరాంతర గుహాంబా ! సర్వజీవాత్మకా !
శ్రీ సింహాసన వాసితా ! సురనుతా ! సిడ్నీపురీ శారదా !! 706.

శా. గుహ్యాజ్ఞానసుగోచరాకృత గుణత్తత్వే సుసంశోభినీ !
విద్యాదైవగురుప్రసిద్ధ శివశక్తిర్యుక్త చిద్రూపిణీ !
గోప్యత్యద్భుతరూపభావిత శుభానందాభి సద్భాషిణీ !
జ్ఞానాధిష్ఠిత గుహ్యరూపిణి మణీ ! సిడ్నీపురీ శారదా !! 707.

(26-1-2007 శుక్రవారం)

*శ్లో. సర్వోపాధి వినిర్ముక్తా సదాశివపతివ్రతా !*

*సంప్రదాయేశ్వరీ సాధ్వీ గురుమండలరూపిణీ !!* 138

శా. దేహద్భావ యుపాధిరాహిత గుణాకారా నిరాకారయా !

జీవబ్రహ్మసమానతత్త్వ విమలానందే సదాలీనయా !

సృష్టిస్థిత్ లయకార్యభేదరహితా ! విశ్వాన్ సదా పాలయా !

సర్వోపాధివిముక్త శక్తినిలయా ! సిద్ధీపురీ శారదా !! 708.

శా. నిత్యానంద నిరామయాత్మక శివశ్శక్తి త్వయాపూరితా !

మాహేశ్వర్య విభూతిభూతిప్రమదాకారా సుసమ్మోహితా !

ఐశ్వర్యాదిగుణా ! సదాశివపతివ్రత్యానురక్తాన్వితా !

త్రైకాలాంతర పాతివ్రత్యమహితా ! సిద్ధీపురీ శారదా !! 709.

(1-2-2007 గురువారం మాఘపౌర్ణమి)

శా. సత్యం ధర్మశమాదిసద్గుణగణాన్ సంరక్షితోత్సాహయా !
ఆచర్యాత్మకయోగభావ సుజనస్సంప్రీతి సత్పాలయా !
సత్త్వజ్ఞాన సుసాంప్రదాయ సహితబ్రహ్మేశ్వరీ ! ఈశ్వరీ !
శ్రీవిద్యా ఘనసాంప్రదాయ విదితా ! సిద్ధీపురీ శారదా !! 710.

శా. సత్త్వస్సద్గుణ సాధుభావ విమలానందేతు సల్లక్షణా !
జీవాహ్లాదక్రియేణ సర్వసమతా దీక్షేతు సద్వీక్షణా !
విశ్వాధీశ మనోనురాగలసితా స్సృష్ట్యే స్సదా రక్షణా !
లోకారాధ్యక సాధునే ! గుణమణే ! సిద్ధీపురీ శారదా !! 711.

శా. శ్రీమంత్రాక్షర బీజశక్తి మహితశ్శబ్ద స్ఫురంజన్యతాం !
జ్ఞానశ్శక్తిమహత్త్వపూర్ణ నిలయాం ! ఐంబీజ.మాలాక్షరాం !
కాళీలక్ష్మిసరస్వతీసహిత దివ్యశ్శక్తి సంపత్ప్రదాం !
ఈం క్లీం క్రీం పరతత్త్వరూపవిదితా ! సిద్ధీపురీ శారదా !! 712.

శా. బ్రహ్మజ్ఞానప్రదాతృ సద్గురుపరంపర్యాణి సంరక్షణీ !
శ్రీచక్రాంతర పంచకోణ యరుణస్వామీష్య శోభామణీ !
దివ్యౌఘాద్ఘనసాంప్రదాయమహిత ద్విజ్ఞాన దీప్తిర్మణీ !
శ్రేణీ ! సద్గురుమండలాన్వరమణీ ! సిద్ధీపురీ శారదా !! 713.

(2-2-2007 శుక్రవారం)

*శ్లో: కులోత్తీర్ణా భగారాధ్యా మాయా మధుమతీ మహీ !*

*గణాంబా గుహ్యకారాధ్యా కోమలాంగీ గురుప్రియా !! 139*

శా. మూలాధారగతాన్ సహస్రకమలన్మధ్యే సదాసుస్థితా !
ప్రజ్ఞావిజ్ఞత సాధుభావనియమ స్సంయమ్య సంధీయతా !
శ్రీ విద్యార్థ ప్రకాశతత్పర కులోత్తీర్ణా సముత్తీర్ణతా !
కౌళాచారప్రసిద్ధయోగి వరదా ! సిద్ధీపురీ శారదా !! 714.

శా. ఆదిత్యాది సమస్తదేవవినుతా ! ధీశక్తి సంపన్నతా !
జ్ఞానైశ్వర్యవిరాగ ధర్మవిభవత్కీర్తిప్రభా భాసితా !
బుద్ధిశ్చేతన కార్యకారణ గుణారూపే భగారాధ్యతా !
నిత్యానందశుభప్రదా ! యభయదా ! సిద్ధీపురీ శారదా !! 715.

శా. చిత్రాచిత్రప్రవర్తనా ద్గుణగణా జాలాంతరావర్తన
జ్జీవన్నాటకసూత్ర సంచలిత శక్తిర్మాత్ర సంవర్తయా !
విద్యావిద్య భ్రమప్రభావిత మహామాయా సుసమ్మోహయా !
మాయాతీత యమేయ సద్గుణమయా ! సిద్ధీపురీ శారదా !! 716.

శా. విజ్ఞానప్రతిభాసమాన హృదయోల్లాసా విలాసాకృతా !
బ్రహ్మానంద సుధారసార్ణవ తరంగాలోల సల్లాలితా !
బ్రహ్మైక్యత్వ పరానుభూతి మహితా ! బ్రాహ్మీకళా భాసితా !
తుర్యాతీత ప్రభావతీ ! మధుమతీ ! సిద్ధీపురీ శారదా !! 717.

శా. మహ్యాద్భావ సమన్వితాద్భుతగుణా ! సద్భాషణా భూషితా !
గుహ్యాశ్శక్తిప్రశస్త తత్త్వవిదిత స్సర్వాంతర వ్యాపితా !
ఔన్నత్యక్షమపూర్ణ భాసిత మనోనందాభిరామాకృతా !
సర్వాధారకపీఠసుస్థిత మహీ ! సిడ్నీపురీ శారదా !! 718.

(9-2-2007 శుక్రవారం)

శా. ఆదిక్షాంత సమాతృకస్వరగణాలంకార శోభప్రభా !
దేవానీక గణాధిరాజ వరశక్తిర్మాత్రరూపా ! శుభా !
ఛందస్సద్గణమూలరూపక గణాంబా ! దివ్యశక్త్యాన్వితా !
సర్వజ్జీవకటాక్షవీక్షణధృతా ! సిడ్నీపురీ శారదా !! 719.

శా. యక్షః కిన్నర దేవతానిచయ సంకీర్త ప్రభాభాసితా !
కోశాంతర్య సమర్చితా ! విమల సాహస్రార మధ్యస్థితా !
ఉద్గీథాద్విదితేతి గుహ్యక సమారాధ్యా ! శుభాకారతా !
అంతర్యాగకృతేన సంతసమయా ! సిడ్నీపురీ శారదా !! 720.

శా. శిక్షవ్యాకరణాది యంగసహితద్విజ్ఞానపూర్ణాకృతా !
స్నిగ్ధస్సుందర సౌకుమార్య సురపుష్పాకార సద్భాసితా !
నేత్రాస్త్రాశ్శిఖహృత్ శిరఃకవచభూషా కోమలాంగీధృతా !
సౌందర్యాద్భుత శోభితాకృత నుతా ! సిడ్నీపురీ శారదా !! 721.

శా. సర్వజ్ఞాన సమన్వయాకృత మహేశ్వర్యన్మనోల్లాసయా !
బ్రహ్మానందప్రదాతృ సద్గురుమనస్సంప్రీత సుప్రీతయా !
వాగర్థాద్వయరూప సద్గుణగణాకారా సురారాధ్యయా !
శ్రీ విద్యార్థ గురుప్రియా ! శుభమయా ! సిడ్నీపురీ శారదా !! 722.

(16-2-2007 శుక్రవారం మహాశివరాత్రి)

*శ్లో: స్వతంత్రా సర్వతంత్రేశీ దక్షిణామూర్తిరూపిణీ !*

*సనకాదిసమారాధ్యా శివజ్ఞానప్రదాయినీ !!* *140*

శా. సృష్టిస్తంత్ర సమర్థశక్తిసహిత స్సర్వస్వతంత్రాకృతా !
చాతుష్షష్ఠి సుతంత్ర తత్త్వమహిత శ్రీ విద్యతంత్రాన్వితా !
త్వయ్యాంతర్య సమస్తవిద్య విషయజ్ఞాన స్వతంత్రాకృతా !
స్వాతంత్రం తవతంత్రభాసితనుతా ! సిడ్నీపురీ శారదా !! 723.

శా. సర్వాకర్షణమోహమారణ వశీకర్యాది కర్మానుషం
గాధీతాఖిల తంత్రవశ్య జనమోక్షన్మార్గ ప్రోత్సాహితా !
వ్యామోహాత్మక మోక్షదాయక కులజ్ఞానాది సిద్ధిప్రదాన్
సర్వత్తంత్ర మహేశ్వరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 724.

శా. బ్రహ్మజ్ఞానప్రభావ భాసితయుత శ్చిన్ముద్రయాన్ ధారయా !
నైర్గుణ్యాస్సగుణాన్వితాకృత పరబ్రహ్మాస్వరూపాత్మయా !
సర్వశ్యాస్త్రసమన్వయాధృతప్రభా ! శ్రీ దక్షిణామూర్తయా !
చిన్మాత్రాత్మకరూపిణీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 725.

(23-2-2007 శుక్రవారం)

శా. సిద్ధౌఘస్థితి యోగసాధక హృదంతర్యేణ సద్వాసితా !
జీవాంతర్య పరాదివాక్ ప్రభవ భావాద్యేన సంకీర్తితా !
సర్వాద్యా స్సనకస్సనందన సమారాధ్యా ! సురారాధితా !
శ్రీ విద్యాద్వరయోగిబృంద వినుతా ! సిడ్నీపురీ శారదా !! 726.

శా. నైర్గుణ్యాత్మక నిర్వికార శివశక్తిర్యుక్త సంశోభితా !
ఆత్మజ్ఞానప్రకాశితాన్విత లసద్హాసా ప్రభాసాకృతా !
వాగర్థాత్మక సృష్టిపాలనకళా సంరంభ సంభావితా !
శైవజ్ఞానప్రదాయినీ ! సురమణీ ! సిడ్నీపురీ శారదా !! 727.

(2-3-2007 శుక్రవారం)

*శ్లో. చిత్కళాఽనందకలికా ప్రేమరూపా ప్రియంకరీ !*
*నామపారాయణప్రీతా నందివిద్యా నటేశ్వరీ !!* *141*

శా. సర్వస్సృష్టి ప్రదీప్త ప్రజ్ఞసహితశ్శక్తిత్రయం సన్నుతా !
జాగృత్సూచిత సుప్రకాశ మహిమోపేతాకృతా భావితా !
భూతాంతర్య సనాతనాకృత సదా సంరక్షణా దీక్షితా !
విజ్ఞానాత్మక చిత్కళా ! శుభకళా ! సిద్ధీపురీ శారదా !! 728.

శా. పూర్ణజ్ఞానప్రభావభాసిత యఖండానంద యంశాత్మకా !
మూలాధారక చక్రసంస్థిత నుతా ! యానందజీవాత్మకా !
మానుష్యాదిక బ్రహ్మనామక మహానందానుభావాత్మకా !
ఆనందాత్కళికా ! ప్రభావలతికా ! సిద్ధీపురీ శారదా !! 729.

శా. వాత్సల్యాత్మక భావపూర్ణ యనురాగానీత సద్వీక్షణా !
విశ్వవ్యాపిత జీవజాల కరుణాపూర్ణేన సంరక్షణా !
నిస్వార్థాయుత సత్త్వశోభిత సమప్రేమాభి సల్లక్షణా !
ఆనందామృత ప్రేమరూప సుగుణా ! సిద్ధీపురీ శారదా !! 730.

శా. సర్వజ్జీవ మనోవికాస కలితానంద ప్రభావాత్కరీ !
బ్రహ్మజ్ఞానప్రదాతృసద్విజ బుధస్సాన్నిధ్య దీప్తింకరీ !
శ్రీ చక్రార్చనయోగిసద్వర మనోవాక్కాయ శోభంకరీ !
భక్తాభీష్ట ప్రియంకరీ ! శుభకరీ ! సిద్ధీపురీ శారదా !! 731.

(3-3-2007 శనివారం ఫాల్గుణపౌర్ణమి)

శా. ఆదిక్షాంత సహస్రనామ త్రిశతీ శ్రీ ఖడ్గమాలాది త్వ

న్నామాన్ కీర్తనమాత్ర ప్రీత యమితోల్లాసాతి సంహర్షితా !

శ్రీ బీజాక్షరసూత్రనామ బహుళాన్ పారాయణప్రీతయా !

పారాన్ గమ్యసుమార్గదర్శ యభయా ! సిడ్నీపురీ శారదా !! 732.

శా. మాహేశ్వర్య విభూతి సంయుత మహావిద్యాధికా దేవతా !

సత్త్వస్సద్గుణతత్త్వపూర్ణ సహితన్మంత్రాధిశక్త్యాకృతా !

భక్తాగ్రేసర నందికేశ్వర సదా జప్యేతు నామాకృతా !

ప్రజ్ఞాపూరిత నందివిద్య వినుతా ! సిడ్నీపురీ శారదా !! 733.

శా. ఆనందం సుఖదుఃఖభాజన జగజ్జీవచ్చిదాభాస త

త్కర్తవ్యాభిముఖాన్ ప్రసారిత ఘనశ్శక్తిత్వయా పూర్ణయా !

సృష్టిత్పాలనతత్పరాన్విత చిదానందేన లాస్యకృతా !

బ్రహ్మానంద నటేశ్వరీ ! శుభకరీ ! సిడ్నీపురీ శారదా !! 734.

(9-3-2007 శుక్రవారం)

*శ్లో. మిధ్యాజగదధిష్ఠానా ముక్తిదా ముక్తిరూపిణీ !*

*లాస్యప్రియా లయకరీ లజ్జా రంభాదివందితా !!* 142

శా. మాయామోహిత సర్వసృష్టినియతాధిష్ఠాన తత్కారణా !
ద్వైతజ్ఞానప్రభావ సంయుత జగజ్జాలాన్ కృపావీక్షణా !
అద్వైతాకృత సత్యశోభితగుణా ! మిధ్యాజగాన్ సద్యధి
ష్ఠానా ! సాత్త్వికలక్షణా ! శుభగుణా ! సిడ్నీపురీ శారదా !! 735.

శా. సంగన్ముక్తి యహంత కామ మమతా షడ్వర్గ ముక్తిప్రదా !
జ్ఞానధ్యానప్రభావ యింద్రియనిబద్ధాతీత శక్తిప్రదా !
దాతాదాతృగృహీత సర్వసమతా దృష్ట్యైన వీక్ష్యస్సదా !
జ్ఞానైవాద్భవ ముక్తిదా ! యభయదా ! సిడ్నీపురీ శారదా !! 736.

శా. అజ్ఞానాన్విత భేదభావరహిత ద్విద్యార్ధ ప్రాకాశయా !
జ్ఞానాదేవతు మోక్షలభ్య ఘనవేదద్వాక్య ప్రామాణ్యయా !
బుద్ధిప్రాణలయాత్మకాకృత తురీయావస్థ సిద్ధిర్మయా !
సర్వోన్నత్యక ముక్తిరూపిణి మణీ ! సిడ్నీపురీ శారదా !! 737.

(16-3-2007 శుక్రవారం)

శా. శృంగారాన్విత చేతనాధృత లయన్యాసా విలాసాకృతా !
సృష్టిస్తంత్ర నియంత్రణాధృత మహానందేన లాస్యకృతా !
మూలాధార సహస్రపద్మనిలయ స్సల్లాప మాధుర్యతా !
యా సృష్ట్యున్ముఖ లాస్యభావనప్రియా ! సిడ్నీపురీ శారదా !! 738.

(19-3-2007 సోమవారం - వసంతనవరాత్రి మొదటిరోజు)

శా. సర్వస్సృష్టిలయాత్మకా గుణయుతా త్వల్లీన తాదాత్మ్యతాన్
భావాతీత మనోలయా తవపదాంభోజే సదా చింతయా !
కల్పాంతేన సమస్తవిశ్వ తవ నైర్గుణ్యేన సల్లీనయా !
ధ్యానాధీత సుయోగతా లయకరీ ! సిడ్నీపురీ శారదా !! 739.

(20-3-2007 మంగళవారం - వసంతనవరాత్రి రెండవరోజు)

శా. సర్వోత్కృష్ట మహత్త్వకార్యకరణాన్ నమత్వ సద్భాసితా !
ముగ్ధాకార సుశోభితా ! విమల సుస్నిగ్ధత్వ సల్లక్షితా !
భూతాంతర్య సలజ్జశోభితనుతా ! ప్రజ్ఞాప్రభావాన్వితా !
లజ్జాఢ్యా ! శుభలక్షణాధికయుతా ! సిడ్నీపురీ శారదా !! 740.

(21-3-2007 బుధవారం - వసంతనవరాత్రి మూడవరోజు)

శా. నృత్యద్గీత ప్రసిద్ధ యప్సరలలామానేక సంపూజితా !
మంత్రశ్శాస్త్రప్రణీత శక్తిభరితా వాగ్దేవతా సన్నుతా !
దివ్యస్సుందర శోభితాకృత శుభారంభాది సద్వందితా !
హ్రీంకారాంతర శక్తిబీజమహితా ! సిడ్నీపురీ శారదా !! 741.

(౨౨-౩-౨౦౦౭ గురువారం - వసంతనవరాత్రి నాల్గవరోజు)

*శ్లో: భవదావసుధావృష్టిః పాపారణ్యదవానలా !*

*దౌర్భాగ్యతూలవాతూలా జరాధ్వాంతరవిప్రభా !!* *143*

శా. సంసారాఖ్య వనాంతరేణ ప్రచురద్దావాగ్ని నాశంకృతా !

జన్మత్కర్మ యరణ్యా సంచరతి జీవన్మోక్ష ప్రాసాదతా !

శ్రీ మాతా ! భవదావ సత్సుధ సదావృష్టేతు సద్వర్షితా !

జ్ఞానానందప్రదాత్రు శక్తిమహితా ! సిద్ధీపురీ శారదా !! 742.

(23-3-2007 శుక్రవారం - వసంతనవరాత్రి అయిదవరోజు)

శా. కర్మణ్యే ఘనపాపసంచిత పునర్జన్మాది చక్రాంతరాన్

భ్రామ్యజ్జీవ సురక్షణాధృత మహోగ్నిజ్వాల యాభీలయా !

జ్ఞానాదేవతు కర్మనాశిత తవస్సాయుజ్య ప్రాసాదయా !

పాపారణ్యదవానలా ! సువిమలా ! సిద్ధీపురీ శారదా !! 743.

(24-3-2007 శనివారం - వసంతనవరాత్రి ఆరవరోజు - సుదర్శనహోమం తర్వాత రాత్రి)

శా. జారశ్చోర దరిద్ర యాచన ఋణాధ్భక్తాస్య దౌర్భాగ్యతాన్
లీలామాత్రక నాశశక్తి మహితా ! సర్వార్థసిద్ధిప్రదా !
సౌభాగ్యాది సమస్తభోగ వరదా ! దౌర్భాగ్యయా తూలవా
తూలా ! లీలవిలాసబంధురప్రభా ! సిడ్నీపురీ శారదా !! 744.

(25-3-2007 ఆదివారం - వసంతనవరాత్రి ఏడవరోజు)

శా. వర్షీయాంస జరావహాంధ తమసాన్నాశేతు శక్తింకరీ !
జ్ఞానాలోకన దృష్టిదాన మహదానందానుభావాత్కరీ !
అజ్ఞానాంధ విదూరతాధృత మనోల్లాసా విలాసాత్కరీ !
వృద్ధధ్వాంత రవిప్రభా ! సుమనిభా ! సిడ్నీపురీ శారదా !! 745.

(26-3-2007 సోమవారం - వసంతనవరాత్రి ఎనిమిదవరోజు)

*శ్లో॥ భాగ్యాబ్ధిచంద్రికా భక్తచిత్తకేకి ఘనాఘనా !*

*రోగపర్వతదంభోళి ర్మృత్యుదారుకుఠారికా !!* 144

శా. శారజ్జ్యోత్స్న ప్రభాసితాద్భుత మహారత్నాకరాభాస త

ద్భక్తాంతర్గత మానసాబ్ధి మహదానందానుసంధాయకా !

త్వత్కారుణ్యప్రభావ సర్వవిభవాన్ సౌలభ్య సల్లభ్యతాన్

భాగ్యాంభోనిధి చంద్రికా ! వరనికా ! సిడ్నీపురీ శారదా !! 746.

(27-3-2007 మంగళవారం - వసంతనవరాత్రి శ్రీరామనవమి)

శా. భక్తిర్భావసమన్వయాన్విత మనోల్లాసానుభావాద్ఘనా !

వర్ణాలంకృత తత్త్వపూర్ణ మహిమోద్దీపాభిసంపద్ఘనా !

సృష్టిస్సర్వ సమత్వదృష్టిప్రదతా సంశ్లేష సుహృద్ఘనా !

భక్తశ్చిత్త సుకేకి సద్ఘనఘనా ! సిడ్నీపురీ శారదా !! 747.

(30-3-2007 శుక్రవారం - దీపపూజ)

(31-3-2007 శనివారం నుండి 24-4-2007 మంగళవారం వరకు మా రెండవ కుమారుడు చి. విజయరాఘవ వివాహ సందర్భంగా భారతదేశం వెళ్లుట చేత సిడ్నీలో పూజలలో పాల్గొనలేదు.)

శా. నానాదైన్యవిదార దారుణ మహాస్త్రాధీత శక్త్యాన్వితా !
చింతామాత్ర మనోవికారకలిత ద్దుఃఖాన్ వినాశాధృతా !
గర్వోన్మాదక రోగపర్వత ఘనద్దంభోళి దివ్యాకృతా !
ఆశాపాశవిమోచనాధృతయుతా ! సిడ్నీపురీ శారదా !! 748.

(27-4-2007 శుక్రవారం)

శా. సృష్టిర్వ్యూహక జీవబంధ ప్రహరాన్నిర్దిష్ట శక్త్యాత్మకా !
మృత్యుర్భావయుతాన్ మనోవిచలితా స్సత్త్వద్గుణాభాసకా !
పాంచద్భౌతిక దేహభావగత మోక్షన్మార్గ ప్రాసాదకా !
మృత్యుర్దారు కుఠారికా ! గుణనికా ! సిడ్నీపురీ శారదా !! 749.

(1-5-2007 మంగళవారం వైశాఖపౌర్ణమి)

*శ్లో. మాహేశ్వరీ మహాకాళీ మహాగ్రాసా మహాశనా !*

*అపర్ణా చండికా చండముండాసురనిషూదినీ !!* 145

శా. పాంచద్భూత యతీత నిర్గుణగణాధీశాధి శక్తీశ్వరీ !
ఆదిత్యేన మహాగ్నిమారుత సురాధీశాధి సర్వేశ్వరీ !
జీవాధీశ మహేశ సన్నుత సుదివ్యాకార బ్రహ్మేశ్వరీ !
మాయారూప మహేశ్వరీ ! సురవరీ ! సిడ్నీపురీ శారదా !! 750.

శా. కాలాతీత మహత్త్వ తాత్త్విక మహాకాలస్వరూపాన్మణీ !
ఆద్యంతా రహితాత్మకాగుణ యఖండాకార ధీరన్మణీ !
మృత్యోర్మృత్యు యమర్త్యమాత్రక మహాకాళీ ! విరాజన్మణీ !
కాలాభ్రప్రతిభాసమాన రమణీ ! సిడ్నీపురీ శారదా !! 751.

శా. జీవజ్జీవప్రభావ చేతనకృతా యాహారస్వీకృత్యయా !
బ్రహ్మాండాది సమస్తవిశ్వ తవ కుక్షిక్షిప్త సంరక్షయా !
కాలాంతే నవసృష్టికారణ మహాగ్రాసాఖ్య ప్రఖ్యాతయా !
సర్వప్రాణి సమర్థశక్తిమహితా ! సిడ్నీపురీ శారదా !! 752.

శా. సృష్టిత్కార్యసమర్థతత్త్వ మధురానందాభిసంవేశనా !
జీవజ్జాలప్రవర్తనాకలిత సర్వాహార సంపాదనా !
శైవాది క్షితి తత్త్వయుక్త సగుణాహారేణ సంశోభనా !
బ్రహ్మాండాది మహాశనా ! సురఘనా ! సిడ్నీపురీ శారదా !! 753.

(4-5-2007 శుక్రవారం)

శా. మాహేశస్యనురాగవాంఛిత కఠోరద్దీక్ష దక్షాకృతా !
జన్మాద్యాది ఋణాధిలేశరహితా ! భక్తార్తి నిర్వారితా !
కాలాతీత గుణాన్వితా ! విమల లక్ష్యాలంకృతా ధీయుతా !
భక్తిత్తత్త్వ యపర్ణనామ వినుతా ! సిద్ధీపురీ శారదా !! 754.

శా. సర్వోత్కృష్ట గణాధిపత్య మహితస్త్రీవ్రాతి రౌద్రాత్మకా !
కామక్రోధభయాది యూర్మినిహత శ్శక్తిత్రయా భాసకా !
యాధూమ్రేక్షణ దుష్టశిక్షణగుణా ! భక్తార్తి నిర్వారకా !
యాపన్వారక చండికా ! గుణనికా ! సిద్ధీపురీ శారదా !! 755.

శా. గర్వాహంకృత దైత్యమర్దన ఘనశ్శక్త్యోఘ ప్రాకాశినీ !
ఘోరాకార కపాలయుక్త యసురా న్నిర్వార ధీశాలినీ !
అంతశ్శత్రునిబర్హణాధృత మహాయోగీ న్మనోవాసినీ !
చండాముండనిషూదినీ ! సురమణీ ! సిద్ధీపురీ శారదా !! 756.

(11-5-2007 శుక్రవారం)